


16వ పేజీలో...

## అందరికీ ఆదర్శంగా వార్త

వార్తల సేకరణతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందంజ

జిల్లా న్యాయమూర్తి చేతుల మీదుగా క్రికెట్ జెర్సీ ఆవిష్కరణ..

పాల్గొన్న జిల్లా ప్రముఖులు..

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శనివారం 07, ఫిబ్రవరి 2026 16 పేజీలు

## పొంగులేటి, కూనంనేని మధ్య గట్టి పోటీ


# తగ్గేదే..లే

- కాంగ్రెస్ వర్సెస్ సిపిఐ
- తొలి మేయర్ సీటు కోసం కుస్తీ
- హోరాహోరీగా ఎన్నికల ప్రచారం
- ప్రతిష్టాత్మకంగా మారిన ఎన్నికలు
- కొత్తగూడెంలో పాగావేసిన మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు

2వ పేజీలో...

**కొత్తగూడెం ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంగా ఏర్పడిన కొత్తగూడెం మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్‌గా అప్గ్రేడ్ కావడంతో తొలిసారిగా జరుగుతున్న కార్పొరేషన్ ఎన్నికలు అధికార పార్టీతో పాటు ప్రతిపక్షాలకు ప్రెస్టేజ్ గా మారింది. కచ్చితంగా తొలి మేయర్ సీటును దక్కించుకొని తమ జెండా ఎగురవేయాలని అధికార పార్టీ పావులు కదుపుతుండడంతో తామేమి తక్కువ కాదన్నట్లు స్థానికంగా ఉన్న సిపిఐ ఎమ్మెల్యే తగ్గేదే లేదన్నట్లు హోరాహోరీగా విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పొత్తులతో పనిచేసిన ఈ రెండు పార్టీలు నువ్వా నేనా అన్నట్లు కార్పొరేషన్ ఎన్నికల్లో కుమ్ములాటకు దిగాయి. అయితే గతంలో అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ చాపకింద నీరుల దూసుకుపోతున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. తొలిసారిగా కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికలు జరుగుతుండడంతో మంత్రి ఎంపీ ఎమ్మెల్యేలు స్థానికంగా ఉండి ప్రతిరోజు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ కచ్చితంగా తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.





2వ పేజీలో...

# గెలిపించే బాధ్యత మీది.. అభివృద్ధి నాది!

- ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి
- బీఆర్ఎస్ పాలనపై ధ్వజం..
- అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని హామీ

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:**
గత పదేళ్ల పాలనలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలనే కనీస జ్ఞానం కూడా ఆనాటి ఖిదొరఖికు లేకపోయింది. కానీ మా ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత నాది. మీరు అభ్యర్థులను గెలిపించండి.. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటాను" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




2వ పేజీలో...

# 'చైర్మన్ ఎవరు?' - అధికార పార్టీలోనే ప్రతిపక్ష రాజకీయం!

**ఇల్లందు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 06:**
ఇల్లందు మున్సిపాలిటీ రాజకీయాలు ఈసారి ఎప్పుడూ లేని విధంగా ఉత్కంఠభరితంగా మారాయి. అధికార పార్టీ చైర్మన్ అభ్యర్థిని ముందుగానే ప్రకటించకపోవడంతో పార్టీ శ్రేణుల్లోనే గందరగోళం నెలకొంది.

ఫలితాల అనంతరం అధిష్టానం 'షీల్డ్ కవర్లు' పంపిస్తుందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. దీనితో అధికార పార్టీలోనే అంతర్గత పోటీ తీవ్రంగా ఉందన్న

- 13 వర్సెస్ 23: ఇల్లందు మున్సిపల్ పీఠం కోసం లోపలి యుద్ధం
- కాంగ్రెస్-బీఆర్ఎస్‌కు ఎదురుగాలి.. రెబల్స్ చేతిలో కింగ్‌మేకర్ పాత్ర?
- మ్యాజిక్ ఫిగర్ మిస్ అయితే.. ఇండిపెండెంట్ల చేతుల్లో పీఠం తాళం చెవి!
- 'ఓటు మనది - సీటు ఎవరిది?'.. గల్లీగల్లీలో ఉత్కంఠ రాజకీయం

# తగ్గేదే లే...

## మొదటి పేజీ తరువాయి..

అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ నుంచి రాజ్యసభ సభ్యుడు సైతం ఈ ఎన్నికల ప్రచారంలో పాల్గొని తమ పార్టీ అభ్యర్థులకు గెలుపు కోసం శక్తి వచ్చిన లేకుండా కృషి చేస్తున్నారు.

### పొంగులేటి కూనంనేని మధ్య గట్టి పోటీ

అసెంబ్లీ ఎన్నికల సమయంలో పొత్తులతో పనిచేసిన పార్టీలు ఇప్పుడు నువ్వా నేనా అన్నట్లుగా ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బరిలో ఉంటే సిపిఐ పార్టీ అ పార్టీ గెలుపు కోసం పనిచేసే కేవలం కొత్తగూడెం స్థానాన్ని మాత్రమే కోరుకుంది. అదే విదంగా కొత్తగూడెంలో స్థానికంగా సిపిఐ పార్టీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధికారంలో ఉన్నారు. అయితే అసెంబ్లీ ఎన్నికల సమయంలో పొత్తులతో పనిచేసిన ఈ రెండు పార్టీలు వేరువేరుగా తమ బలాబలాలను ప్రదర్శించి తమ అభ్యర్థులు గెలుపు కోసం కసరత్తు ముమ్మరం చేశాయి. ఓవైపు రాష్ట్ర మంత్రి ఖమ్మం ఎంపీ ఇద్దరు కలిసి కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపు కోసం ప్రచారం చేస్తుంటే మరోవైపు స్థానిక ఎమ్మెల్యే కూనంనేని తో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా సిపిఐ అభ్యర్థులకు గెలుపు కోసం విస్తృత ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సిపిఎంతో పొత్తు పెట్టుకుని బరిలో ఉండగా సిపిఐ పార్టీ టిడిపి తో పొత్తు పెట్టుకుని ఈ ఎన్నికల బరిలో పోటీ చేస్తుంది. అయితే ఎవరికివారు డి అంటే డి అన్నట్లు మాటల యుద్ధం చేస్తున్నారు. అధికార పార్టీని ఆశీర్వదించమని మంత్రి అభ్యర్థిస్తుంటే తాను స్థానికంగా అధికారంలో ఉన్నానని ఈ ప్రాంతం అభివృద్ధి కావాలంటే సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యే వేడుకుంటున్నారు.

### చాప కింద నీరులా టిఆర్ఎస్

హోరాహోరీగా సిపిఐ వర్సెస్ కాంగ్రెస్ రెండు వేరువేరుగా పోటీ చేస్తూ ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ ప్రచారం నిర్వహిస్తుంటే టిఆర్ఎస్ పార్టీ మాత్రం చాప కింద నీరుల తన పని తాను కానిస్తుందని పలువురు చర్చించుకుంటున్నారు. సింగిల్ గా బరిలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ కచ్చితంగా గెలవాలని ఉద్దేశంతో తిరుగుతూ ప్రజలను కలుసుకొని టిఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ అదేవిధంగా ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎత్తిచూపుతూ ప్రజల్లోకి దూసుకుపోతున్నారు కాంగ్రెస్ గ్యారంటీల వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ టిఆర్ఎస్ పార్టీ గెలుపుతోనే అభివృద్ధి జరుగుతుందని నమ్మకాన్ని కల్పిస్తున్నారు.

### కొత్తగూడెంలో పాగా వేసిన ప్రముఖులు...

కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో ప్రముఖులు కొత్తగూడెంలో పాగావేసి మేయర్ పదవి ని దక్కించుకునేలా విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డిలో స్థానికంగా ఉండి 60 డివిజన్లో సుడిగాలి పర్యటన చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. సిపిఐ ఎమ్మెల్యే తో పాటు జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, ఆ పార్టీ పెద్దలు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవీరు చంద్రతోపాటు మాజీ మంత్రులు పార్టీ జిల్లా అధ్యక్షుడు విస్తృతంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎవరికివారు ఎన్నికల్లో తన పార్టీ గెలవాలని ఉద్దేశంతో ప్రచార అస్త్రాలను సంధిస్తూ తమదైన తీరులో ఓటర్లకు అవగాహన కల్పిస్తూ తమ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు అయితే ఈ నెల 11వ తేదీన జరిగే ఎన్నికల తర్వాత ఏ పార్టీకి మేయర్ పదవి దక్కనుంది ఎవరు ఎన్ని స్థానాల్లో నిలబడి ఉన్నారని విషయం తేట తేలం కానుంది అయితే ఓటర్లు త్వరలో వాళ్ళ గురి కాకుండా విజ్ఞతతో ఆలోచించి ఎవరికీ ఓటు వేయాలని విషయంలో క్లారిటీగా ఉన్నట్లు తెలుస్తోంది.

---

# గెలిపించే బాధ్యత మీది.. అభివృద్ధి నాది!

## మొదటి పేజీ తరువాయి..

పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం ఏదులాపురం మున్సిపాలిటీలోని 1,21,19,18, 31,32,17,14,16వ వార్డుల్లో ఆయన విస్తృతంగా రోడ్ షో నిర్వహించారు.

### మాయ మాటలు నమ్మొద్దు..

రెడ్డిపల్లి (1వ వార్డు) నుంచి ప్రారంభమైన ఈ రోడ్ షో ముత్తగూడెం, గొల్లగూడెం, బారుగూడెం మీదుగా ఏదులాపురం, మద్దులపల్లి, తెల్దారుపల్లి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభల్లో మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికలు రాగానే రంగు రంగుల కండువాలు వేసుకుని మాయ మాటలు చెప్పేందుకు వస్తారు. గతంలో ఖీవరి వేస్తే ఉరిఖీ అని రైతులను భయపెట్టిన వారు నేడు ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారు?“ అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు ధరతో పాటు బోనస్ ఇచ్చి రైతులను ఆదుకుంటోందని గుర్తు చేశారు.పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష ్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీలో మొదటి విడత కింద ఇప్పటికే 587 ఇళ్లు మంజూరు చేశామని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే రెండో విడత జాబితాను విడుదల చేస్తామని ప్రకటించారు. ఇళ్ల స్థలాలు లేని అర్హులైన పేదలకు స్థలాలు కేటాయిస్తామని భరోసా ఇచ్చారు.

### హోరెత్తిన రోడ్ షో..

మంత్రి పర్యటనకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మహిళలు హారతులతో స్వాగతం పలకగా, పార్టీ శ్రేణులు బాణసంచా కాల్చి, నినాదాలతో హోరెత్తించారు. ఆయా వార్డుల అభ్యర్థులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### 30వార్డులో ప్రత్యర్థులకు శిరీ“షాక్“! ఏదులాపురంలో ముగిసిన విపక్షాల కథ.. కాంగ్రెస్‌లోకి క్యూ మంత్రి పొంగులేటి సమక్షంలో 'చేయి' కలిపిన తప్పెట్ల గిడ్జన్ (మున్నా).. .. బీఆర్ఎస్, సిపిఐ పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి 40 కుటుంబాలు !!

ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల కురుక్షేత్రంలో అప్పుడే ఫలితం తేలిపోయిందా? అంటే అవుననే అంటున్నాయి 30వ వార్డు రాజకీయ పరిణామాలు. కాంగ్రెస్ అభ్యర్థిని కొట్టం శిరీషా రెడ్డి ప్రత్యర్థులకు ఊహించని విధంగా “షాక్“ ఇచ్చారు. ఎన్నికల తేదీ దగ్గర పడుతున్న కొద్దీ ప్రతిపక్ష పార్టీలను ఖాళీ చేస్తూ, వార్డులో తన విజయకేతనాన్ని ఖాయం చేసుకుంటున్నారు.

### మంత్రి సమక్షంలో భారీ చేరికలు

శుక్రవారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం కీలక రాజకీయ మార్పుకు వేదికైంది.

బీఆర్ఎస్ కీలక నేత తప్పెట్ల గిడ్జన్ (మున్నా) ఆధ్వర్యంలో బీఆర్ఎస్, సీపీఐ పార్టీలకు చెందిన ముఖ్య నేతలు, సుమారు 40 కుటుంబాలు మంత్రి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నాయి. స్వయంగా మంత్రి పొంగులేటి వారికి కండువాలు కప్పి ఆహ్వానించడంతో వార్డులో కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

### గెలుపు ముంగిట శిరీషారెడ్డి

ఒకేసారి 40 కుటుంబాలు పార్టీలో చేరడంతో 30వ వార్డులో విపక్షాలు డీలా పడ్డాయి. అభ్యర్థిని శిరీషా రెడ్డి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతుండటంతో ప్రత్యర్థులకు పాలుపోని పరిస్థితి నెలకొంది. “అభివృద్ధికి ఆకర్షితులయ్యే తాము కాంగ్రెస్‌లో చేరుతున్నామని, శిరీషా రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని“ ఈ సందర్భంగా పార్టీలో చేరిన నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొట్టం శిరీషా రెడ్డితో పాటు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---

# 'చైర్మన్ ఎవరు?' - అధికార పార్టీలోనే ప్రతిపక్ష రాజకీయం!

## మొదటి పేజీ తరువాయి..

వాదన బలపడుతోంది.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఎదురుగాలి తప్పదన్న అంచనాలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. పట్టణంలోని వార్డులలో త్రిముఖ పోటీతో పాటు, రెబల్స్ - ఇండిపెండెంట్లు కీలకంగా మారడంతో ఎవరి ఓటు బ్యాంక్ ఎంతవరకు నిలబడుతుందో అంచనా వేయలేని పరిస్థితి నెలకొంది.పట్టణ రాజకీయ విశ్లేషకుల అంచనాల ప్రకారం కాంగ్రెస్ పార్టీకి 6 నుంచి 7 వార్డుల వరకు అవకాశం కనిపిస్తుండగా, బీఆర్ఎస్ 4 నుంచి 6 వార్డులలో గట్టి పోటీ ఇస్తోంది. అయితే ఈ రెండు పార్టీలకు మ్యాజిక్ ఫిగర్ దక్కకపోతే, స్వతంత్రులు మరియు రెబల్స్ చైర్మన్ ఎన్నికలో కింగ్‌మేకర్లుగా మారే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.ఈ నేపథ్యంలో అధికార పార్టీలో చైర్మన్ పీఠం కోసం 13వ వార్డు - 23వ వార్డు మధ్య పోటీనే ప్రధానంగా చర్చకు వస్తోంది. 13వ వార్డు అభ్యర్థి పార్టీ క్యాడర్, పాత పరిచయాలు తనకు కలిసి వస్తాయని ధీమా వ్యక్తం చేస్తుండగా, 23వ వార్డు అభ్యర్థి అభివృద్ధి నినాదం, సామాజిక సమీకరణలతో పీఠాన్ని లక్ష్యంగా చేసుకొని అడుగులు వేస్తున్నారు. గల్లీగల్లీలో రాజకీయాలపై చర్చలు జోరుగా సాగుతున్నాయి.“అధికారం కోసం ఆరాటం కాదు.. అభివృద్ధి కోసం పోరాటం కావాలి” అని సామాన్య ఓటరు అభిప్రాయపడుతుండగా, గెలిచిన తర్వాత పార్టీలు మారే నేతలకు ఈసారి బుద్ధి చెప్పాలి” అంటూ యువత అసంతృప్తి వ్యక్తం చేస్తోంది.“ఓటు వేయడం మన వంతు.. మాట నిలబెట్టుకోవడం వారి వంతు” అని మహిళా ఓటర్లు నేతలపై ఘాటుగా స్పందిస్తున్నారు.మొత్తంగా చూస్తే, ఈసారి ఇల్లందు మున్సిపాలిటీ ఎన్నికలు కేవలం పార్టీల మధ్య పోటీగానే కాకుండా, పార్టీలలోపలే అధికార పీఠం కోసం సాగుతున్న చదరంగంలా మారాయి. ఎవరి పావు ఎప్పుడు కదులుతుందో, ఎవరు చివరికి చైర్మన్ పీఠాన్ని అధిరోహిస్తారో అన్నది ఫలితాల రోజు తేలనుంది

---



# ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం

## 7, 8 తేదీల్లో ఫెసిలిటేషన్ సెంటర్లలో ఓటు హక్కు వినియోగం

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:**


భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అశ్వారావుపేట, ఇల్లందు, కొత్తగూడెం మున్సిపాలిటీల పరిధిలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల విధుల్లో నియమితులైన అధికారులు, ఉద్యోగులు, పోలింగ్ సిబ్బంది, సహాయక సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే సదుపాయం కల్పిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉండటం వలన పోలింగ్ రోజున తమ స్వంత పోలింగ్ స్టేషన్‌లో ఓటు వేయలేని సిబ్బంది ప్రజాస్వామ్య హక్కును కోల్పోకుండా ఉండేందుకు, కండక్ట్ అఫ్ ఎలక్షన్స్ రూల్స్, 1961 లోని రూల్ 27ఏ, రూల్ 28, రెప్రెసెంటేషన్ అఫ్ ది పీపుల్ ఆక్ట్, 1951 లోని సెక్షన్ 60 ప్రకారం ఈ పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ మేరకు అశ్వారావుపేట, ఇల్లందు, కొత్తగూడెం మున్సిపాలిటీలలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఓటు హక్కు కలిగిన ఎన్నికల సిబ్బంది కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీ కార్యాలయాలలో, ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని ఓటర్లు ఇల్లందు మున్సిపాలిటీ కార్యాలయంలో, అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో ఓటు హక్కు కలిగిన వారు అశ్వారావుపేట మున్సిపాలిటీ కార్యాలయంలో ఈ నెల 07, 08 తేదీల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల విధుల్లో నియమితులైన అన్ని శ్రేణుల అధికారులు, ఉద్యోగులు, పోలింగ్ సిబ్బంది, ఎన్నికల నిఘా బృందాలు, డ్రైవర్లు, భద్రతా సిబ్బంది తదితరులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. ఇందుకోసం ఎన్నికల విధుల ఉత్తర్వు ప్రతిలిపి, ఉద్యోగ గుర్తింపు కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు (ఎపిక్), ఒక పాస్‌పోర్ట్ సైజు ఫోటో తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. ఫెసిలిటేషన్ సెంటర్లలో అవసరమైన పత్రాల ధృవీకరణ అనంతరం పోస్టల్ బ్యాలెట్ పేపర్ జారీ చేయబడుతుందని, నిర్ణీత విధానంలో గోప్యంగా ఓటు వినియోగించి, సీల్ చేసిన ఎన్వలప్‌ను రిటర్నింగ్ అధికారి సమక్షంలో ఏర్పాటు చేసిన సీల్ చేయబడిన పోస్టల్ డ్రాప్ బాక్స్‌లో వేయవలసి ఉంటుందని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియ పూర్తిగా గోప్యతతో, ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి అధికారి మరియు సిబ్బంది తమ ప్రజాస్వామ్య హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని, ఇందుకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడినదని జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు. నిర్ణీత తేదీల్లో అందరూ వ్యక్తిగతంగా హాజరై తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## భద్రాచలంలో గిరి మార్ట్ త్వరలో ప్రారంభం

**- ఐటీడీఏ పీవో రాహుల్**



బూర్గంపహాడ్, ప్రభాతవార్త: భద్రాచలం పట్టణంలో త్వరలో ఐటీడీఏ ఆధ్వర్యంలో ప్రజలందరికీ సరసమైన ధరలకు అన్ని రకాల వస్తువులు లభించే విధంగా గిరి మార్ట్ ప్రారంభిస్తున్నామని, చిన్న తరహా పరిశ్రమలు నడుపుకుంటున్న ఆదివాసి గిరిజన కుటుంబాలు స్వయం సహాయక గ్రూపులు నేరుగా మీరు తయారు చేస్తున్న ముడి సరుకులను గిరి మార్ట్ కు సరఫరా చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. శుక్రవారం బూర్గంపహాడ్ లోని అక్షయ గ్రామీణ చెక్క గానుగ వేరుశెనగ నూనె తీసి అమ్మకాలు జరుపుకొని జీవనోపాధి పొందుతున్న యూనిట్ సభ్యులను ఆయన సంప్రదించి నూనె తీసే విధానాన్ని, వేరుశెనగల కొరకు మార్కెటింగ్ సౌకర్యం చేసుకుంటున్న వివరాలను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజనులకు, ప్రజలకు నాణ్యతగా ఉండే అన్ని రకాల ఆహార పదార్థాలు, ఇంటి అవసరాలకు ఉపయోగపడే అన్ని రకాల నిత్యవసర వస్తువులు లభించేలా గిరి మాల్టును శ్రీరామనవమికి ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామని అందుకు నాణ్యతగా తయారుచేసిన నూనెను నేరుగా గిరి మాల్టకు సరఫరా చేయాలని వారికి సూచించారు. అనంతరం ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో గిరిజన గర్భిణీ స్త్రీలకు బాలామృతం పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని, గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా అంగనవాడి సెంటర్లో అందిస్తున్న బాలమృతాన్ని తప్పకుండా తీసుకోవాలని, ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంగనవాడి టీచర్లు మీ పరిధిలో ఉన్న గర్భిణీ స్త్రీలను గుర్తించి తప్పనిసరిగా అంగన్వాడి సెంటర్ కు వచ్చి బాలమృతం తీసుకునే విధంగా చూడాలని అలాగే రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులకు తప్పనిసరిగా పౌష్టికాహారం అందేలా చూడాలని అన్నారు. ప్రతిరోజు అంగన్వాడి సెంటర్లో పనిచేయుచున్న ఆయాలు పిల్లల శుభ్రత గురించి వారి తల్లిదండ్రులకు తెలియజేయాలని, పిల్లలు అంగన్వాడి సెంటర్ కు రాగానే వారి యొక్క మానసిక స్థితిగతులను గమనించి వారికి ఆటపాటలతో పాఠశాల వైపు దృష్టి మరిల్చే విధంగా చూడాలని అన్నారు. అంగన్వాడి టీచర్లు ఇంటింటికి తిరిగి గర్భిణీ స్త్రీలకు బాలామృతం, చిన్నారులకు పౌష్టికాహారం పెట్టే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు బాలామృతానికి సంబంధించిన ఆహార వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, సిడిపిఓ రేవతి, సూపర్వైజర్ సక్కుబాయి, శ్రీదేవి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## క్రీడలు ఉత్సాహానికి, మానసిక ప్రశాంతతకు దోహదం

**- ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు**

**భద్రాచలం ప్రభాతవార్త :** జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి ఏ క్రీడలైనా గాని




జరుగుతు ఉంటే వయసుతో సంబంధం లేకుండా హోదాను మరిచిపోయి సంతోషంగా అందరితో కలిసి ఉత్సాహంగా క్రీడలలో పాల్గొంటే ఆ అనుభూతిని మనం చిన్నప్పుడు చదువుకునే రోజులలో ఆడుకునే ఆటలు గుర్తుకు వచ్చి చిన్ననాటి స్మృతులను మననం చేసుకుంటు మై మరిచిపోయి ఊహాలోకాల్లోకి వెళ్ళిపోతామని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు అన్నారు. గురువారం రాత్రి భద్రాచలంలోని శ్రీ సీతారామ ఆఫీసర్స్ క్లబ్ ఆవరణలో క్లబ్, డే, సందర్భంగా టెన్నిస్ , సెటిల్ బ్యాట్మెంటన్ రెండు రోజులు నిర్వహించిన క్రీడలలో ఐఏఎస్, ఐపీఎస్, అధికారులతో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొని నిర్వహించిన టెన్నిస్ మరియు సెటిల్ బ్యాట్మెంటన్ క్రీడా పోటీలు ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రీడలలో గెలుపొందిన అధికారులకు బహుమతి ప్రధానం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు మరియు వివిధ హోదాలలో పనిచేయుచున్న అధికారులు ఎవరైనా కానీ ఉదయం నుంచి తన విధి నిర్వహణలో బిజీగా ఉండి ఆటవిడుపుగా అందరితో కలిసి కాసేపు సేద తీరడానికి భద్రాచలం పట్టణంలోని శ్రీ సీతారామ ఆఫీసర్ క్లబ్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఆఫీసర్స్ క్లబ్ నిర్వాహకులు క్లబ్ దినోత్సవం సందర్భంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషకరమని అన్నారు. క్లబ్ డే సందర్భంగా రెండు రోజులుగా టెన్నిస్ మరియు షటిల్ బ్యాట్మెంటన్ క్రీడలలో 18 జట్లు పాల్గొన్నాయని, వివిధ హోదాలకు సంబంధించిన అధికారులు బృందాలుగా ఏర్పడి టెన్నిస్ మరియు సెటిల్ బ్యాట్మెంటన్ క్రీడలలో పాల్గొనడం జరిగిందని ఆయన అన్నారు. సెటిల్ బ్యాట్మెంటల్ లో మొదటి బహుమతి ఐటీడీఏ పీవో బి రాహుల్, ఆనంద్, రెండవ బహుమతి వరుణ్, శేఖర్ అలాగే టెన్నిస్ లో మొదటి బహుమతి సలీం, రాజు, రెండవ బహుమతి ఐటీడీఏ పిఓ రాహుల్, రాజేందర్ గెలుచుకున్నారని, అలాగే కిన్నెరసాని లో జరిగిన జిల్లా స్థాయి సెటిల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ విజేతలకు హరిప్రసన్నకుమార్ మరియు కుంజ సురేష్ కుమార్ విజేతలుగా నిలిచి, రాష్ట్రస్థాయి సెటిల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ ఎన్నిక కావడంతో శ్రీ సీతారామ ఆఫీసర్స్ క్లబ్ షటిల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ సభ్యుల సమక్షంలో ఐటిడిఏ పిఓ రాహుల్, జడ్జి శివ నాయక్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, డాక్టర్లు రమేష్ చంద్ర, విజయ్ రావు, భద్రాచలం సర్పంచ్ పూణేం కృష్ణ మరియు క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ యువత క్రీడల్లోనూ రాణించాలి

**- కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

**- యువత ముందుండేలా పోలీస్ శాఖ కృషి...**

**- ఎస్పీ రోహిత్ రాజు**

**- చర్లలోని సిఎం కప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ**

చర్ల ప్రభాతవార్త :







చర్ల మండలం పూజారి గూడెం శివార్లలో ఎస్ సి ఏ ( స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్) నిధుల సహకారంతో చర్ల పోలీసుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మితమైన క్రీడా మైదానంలో సిఎం కప్ ప్రారంభోత్సవానికి శుక్రవారం నాడు జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్,ఎస్పీ రోహిత్ రాజు లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. చర్ల మండలంలోని ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత క్రీడల్లో రాణించాలనే లక్ష ్యంతో రూ.75 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించబడిన క్రీడామైదానంలో ఈ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. భద్రాచలం,దుమ్ముగూడెం,చర్ల మండలాల్లోని యువ క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొననున్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, క్యారమ్స్, బ్యాడ్మింటన్ పోటీలలో భద్రాచలం డివిజన్లోని క్రీడాకారులు ఉత్సాహంగా ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. క్రీడల పట్ల మక్కువ ఉన్న ఏజెన్సీ ప్రాంత యువత తమ ప్రతిభను చాటుకోవడానికి ఈ క్రీడా పోటీలు మంచి అవకాశం అని తెలిపారు. ఇప్పటికే భద్రాచలం, దుమ్ముగూడెం,చర్ల మండలాల్లోని ఎంతోమంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో తమ సత్తాను చాటుకుంటున్నారని, ఇంకా ఎంతో మంది క్రీడాకారులు ఈ ప్రాంతం నుండి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. చర్ల సిఐ రాజు వర్మ కృషితోనే ఈ క్రీడామైదానం త్వరగా క్రీడాకారులకు అందుబాటులోకి వచ్చిందని, ఆయన కృషికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత అన్ని రంగాల్లో రాణించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు. జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే మారుమూల గ్రామాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, ఇక ముందు కూడా ఏజెన్సీ ప్రాంతవాసుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఆదివాసీ ప్రజలకు విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలను అందించడంలో ఇతర శాఖల సమన్వయంతో పోలీస్ అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. ముఖ్యంగా భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో చర్ల సీఐ రాజువర్మ నిరంతర కృషితోనే ఈ మైదానం త్వరితగతిన మన ముందుకు వచ్చిందని తెలిపారు. భద్రాచలం డివిజన్లోని క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థాయికి చేరాలని కోరారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ సెక్రటరీ పరందామయ్య రెడ్డి, చర్ల సిఐ రాజువర్మ, ఎస్సైలు నర్సి రెడ్డి, కేశవ మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణ పనులు, పోలీస్ స్టేషన్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**చర్ల/ దుమ్ముగూడెం ప్రభాతవార్త :** చర్ల మండలంలోని ఏజెన్సీ ప్రాంత వాసులకు మెరుగైన రవాణా సౌకర్యాలను అందించేందుకు వద్దిపేట, పూసుగుప్ప గ్రామాల మధ్యలో నాలుగు కోట్ల యాభై లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మితమవుతున్న బ్రిడ్జి పనులను శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అక్కడ ఉన్న అధికారులకు సూచించారు.



### దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ను సందర్శించిన ఎస్పీ

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ ను సందర్శించి అక్కడ విధులలో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా, సైబర్ నేరాల పట్ల ప్రజలకు నిరంతరం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సై గణేష్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# చర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**చర్ల ప్రభాతవార్త :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధుల కేసులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.తనిఖీల్లో భాగంగా ఓపీ విభాగం, రిజిస్ట్రేషన్ కౌంటర్, ల్యాబ్, ఇన్‌పేషెంట్ వార్డు, వ్యాక్సినేషన్ రూమ్, మందుల గది, డయాలసిస్ కేంద్రం తదితర అన్ని విభాగాలను జిల్లా కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. డయాలసిస్ కేంద్రంలో ప్రస్తుతం 23 మంది రోగులు చికిత్స పొందుతున్నట్లు సిబ్బంది జిల్లా కలెక్టర్‌కు వివరించారు. రోగులకు అవసరమైన వైద్య సదుపాయాలు, సేవలు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.అటెండెన్స్ రిజిస్టర్లు, ఓపీ రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి, నిర్వహణ తీరుపై సమీక్ష నిర్వహించారు. విధుల్లో ఉన్న



మెడికల్ ఆఫీసర్‌తో పాటు ఇతర సిబ్బంది హాజరును కూడా పరిశీలించారు.ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారికి అవసరమైన మందులు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాన్ని తెలుసుకున్నారు. జ్వరం, జలుబు, దగ్గు వంటి సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రోగులకు సూచించారు. అలాగే పరిసర



ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఆరోగ్య కేంద్రంలో మందుల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మందుల కోసం ఒక నెల ముందుగానే మెడిసిన్ ఇండెంట్ సమర్పించాలని మెడికల్ ఆఫీసర్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అన్ని రకాల అవసరమైన మందులు, వ్యాక్సిన్లు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు.అదేవిధంగా ఆసుపత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, వైద్యులు రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని ఆయన అన్నారు.ఆసుపత్రికి అవసరమైన పరికరాలు, కల్పించవలసిన వసతులపై సమగ్ర నివేదిక అందించాలని, వాటిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ సాయి వర్ధన్, వైద్యులు కాంత్, రవికుమార్, నర్సులు, ఫార్మసిస్ట్‌తో పాటు విధుల్లో ఉన్న ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మారాయిగూడెం జాతరలో పోటెత్తిన భక్తజనం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండలం చతిస్గడ్ సరిహద్దునున్న మారాయిగూడెం గ్రామంలో శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు శుక్రవారం భక్తులు పోటెత్తారు ఇద్దరు దేవతలు గద్దెలపై ఉండడంతో భక్తులు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు చుట్టుపక్కల ప్రాంతాల నుండి అనేకమంది భక్తులు మారాయిగూడెం గ్రామం తరలివచ్చి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాతర కమిటీ సభ్యులు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పర్యవేక్షించారు దేవర బాలలుగా సోడి శాంతమ్మ మడకం అచ్చమ్మ నిర్వహించారు ఇది ఎలా







ఉండగా శనివారం తల్లి దేవత గుడి నుండి గుట్టకు వెళ్లే కార్యక్రమం జరుగుతుంది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక డంపింగ్‌పై విచారణ చేయాలి

### - తహసిల్దార్‌కు వినతి

**చర్ల ప్రభాతవార్త :** చర్ల మండలం శుక్రవారం తహసిల్దార్ కు ఆదివాసి సంఘాల జేఏసీ కో చైర్మన్ ఆధ్వర్యంలో సుబ్బంపేట పంచాయతీ బిఎస్ రామయ్య నగర్ కాలనీ శ్రీ కొమరం భీమ్ ఆదివాసి మహిళా సొసైటీలో జరుగుతున్న అక్రమాలపై మరియు అక్రమ డంపింగ్ చేస్తున్న ఇసుకపై పూర్తిస్థాయిలో విచారణ చేసి పట్టా దారు రైతుతో ఎలాంటి అగ్రిమెంటు చేయించకుండానే లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకను రైతు పట్టా భూమిలో అక్రమ డంపింగ్ చేసి సొసైటీ ఒకటైతే మరొక సొసైటీ పేరుతో ఇసుకను డంపింగ్ చేస్తున్నామని అమాయక ఆదివాసులతో అబద్ధాలు చెప్పిస్తూ ఆన్లైన్ చేయడానికి ప్రయత్నం చేస్తున్న బినామీ రేసింగ్ కాంట్రాక్టర్ పై



ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని అక్రమంగా డంపింగ్ చేసిన ఇసుకను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే శ్రీ కొమరం భీమ్ ఆదివాసి మహిళ ఇసుక సొసైటీ అక్రమాలపై ఉన్నతాధికారులకు సంఘాలు మరియు సొసైటీ సభ్యులు ఫిర్యాదు చేసి ఉన్నామని వాటిపై టీజీఎండిసి పిఓ ఏమాత్రం స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తహసిల్దార్ ను కలిసిన వారిలో పాయం సత్యనారాయణ, ఎలకమ్ రామకృష్ణ,సోడి సురేష్, కలం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గురుదేవ్ విద్యాలయంలో అంబరాన్నంటిన సంబరాలు



**చర్ల ప్రభాతవార్త :** చర్ల మండల కేంద్రంలోని మూడు రోజులపాటు నిర్వహించబడే వార్షికోత్సవ కార్యక్రమాలలో భాగంగా రెండవ రోజైన శుక్రవారం విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 3వ తరగతి నుండి 6వ తరగతి వరకు



చిన్నారులు 44 కి పైగా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని, తమ ఆటపాటలతో అలరించారు. నాలుగో తరగతి చిన్నారులు ప్రేక్షకులను కంటతడి పెట్టేలా అమ్మ ప్రాముఖ్యతను తెలియజేసే అద్భుతమైన నాటక ప్రదర్శన చేసారు. ఆరో తరగతి విద్యార్థి చేసిన ఏకపాత్రాభినయం అందరిని ఆకట్టుకుంది. అలాగే చిన్నారుల కూచిపూడి,భరతనాట్యనృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. ఎంతో ఓపికగా కార్యక్రమాన్ని ఆద్యంతం తిలకించి, చిన్నారులను అభినందించిన తల్లిదండ్రులందరికీ ప్రధానోపాధ్యాయులు పేరుపేరునా తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## 8వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థికి ప్రజల బ్రహ్మరథం

### ప్రచారంలో దూసుకుపోతున్న తోట గంగాధర్

కోరుట్ల, ప్రభాతవార్త :



మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కోరుట్ల పట్టణంలోని 8వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి తోట గంగాధర్ ప్రచారములో అందరికన్నా ముందున్నారు. జువ్వాడి నర్సింగ రావు అండదండల తో ప్రచారంలో ఆయన ముందకు సాగుతున్నారు. వార్డు పరిధిలోని అన్ని వర్గాల వారు గంగాధర్ వెంట మేమున్నామంటూ స్వతహాగా వారే ప్రచారం చేస్తున్నారు. వార్డు పరిధిలోని పలు వీధుల్లో ప్రచారాన్ని నిర్వహించారు.

## దూసుకెళ్తున్న జనసేనాని శ్రావణి

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:



ప్రచారం కొత్త పుంతలు తొక్కిస్తూ వార్డు ప్రజల దీ ఎ ా న ్ ల తో దూసుకెళుతున్నారు 38వ డివిజన్ జనసేన పార్టీ అభ్యర్థి శ్రావణి కిషోర్. డివిజన్ సమస్యలు తీర్చడం కోసం పోటీలో నిలుచున్నానని, తాను ప్రజల సేవకురాలినే తప్ప, పెత్తనం చెలాయించే వ్యక్తిని కానని చెపుతూ అవకాశం ఇవ్వాలని అన్నారు. తమ నాయకుడి ఆదేశాలతో ప్రజల వద్దకు పాలన అమలు చేస్తామంటూ, జనసేనకు అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. చదువుకున్న వ్యక్తికి అవకాశం ఇస్తే అభివృద్ధి చెందుతుందని అన్నారు. డివిజన్ ప్రజలు స్వచ్ఛందంగా శ్రావణి కిషోర్ గెలుపు కోసం ప్రచారంలో పాల్గొనడం గమనార్హం.

## మండల అభివృద్ధి అధికారి గుండె బాబు సేవలకు అభినందనలు...

### -- స్నేహ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల అభివృద్ధి అధికారి గుండె బాబును స్నేహ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. 2023 అక్టోబర్‌లో సర్పంచుల పదవీకాలం ముగియడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో సర్పంచుల ఎన్నికలు వాయిదా వేస్తూ గ్రామ పంచాయితీలకు ప్రత్యేక అధికారులను నియమించారు. కానిపర్తి, శంభునిపల్లి, కమలాపూర్ గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో గుండె బాబు నియమితులయ్యారు. దాదాపు రెండు సంవత్సరాలు ప్రత్యేక అధికారిగా తన విధి నిర్వహణలో క్రమశిక్షణతో నిజాయితీగా ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా విధులను సక్రమంగా నిర్వర్తించారు. ఏ గ్రామంలో అయినా ఎలాంటి సమస్య అయినా తన దృష్టికి రాగానే వెంటనే అక్కడికక్కడ పరిష్కరించేవారు. కమలాపూర్ మండలంలో మంచి పేరు సంపాదించుకున్నారు. అలాంటి వ్యక్తిని స్నేహ సేవా ఫౌండేషన్ వారు గుర్తించి సన్మానించడం మంచిదని మండల ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. గుండె బాబు లాంటి అభివృద్ధి అధికారి మన మండలానికి రావడం మనం చేసుకున్న అదృష్టమని, అలాంటి వ్యక్తి సేవలు మనకు చాలా అవసరమని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ సెక్రటరి కన్నెబోయిన కిరణ్, డైరెక్టర్ జనగాని సాంబయ్య, కన్నెబోయిన రవీందర్ పాల్గొన్నారు.



## ముగిసిన ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతులు

**కొత్తగూడెం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:**

సింగరేణి వ్యాప్తముగా ఉన్న ఎస్ పిసి సెక్యూరిటీ గార్డులకు విడతల వారీగా నిర్వహించే ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల లో భాగముగా నాలుగు రోజుల పాటు కొత్తగూడెం ఎస్ పిసి ట్రైనింగ్ సెంటర్ లో నిర్వహించిన 53వ ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతులు శుక్రవారంతో ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్ పాల్గొని మాట్లాడుతూ... సెక్యూరిటీ సిబ్బంది అందరికీ క్రమశిక్షణ అనేది ముఖ్యం అని, మనం క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నపుడే మనకు గుర్తింపు వస్తుందని, ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణ సెక్యూరిటీ సిబ్బంది అందరికీ అవసరం అని, ఈ శిక్షణ వలన డ్యూటీ జీవితం లోనే కాకుండా, వ్యక్తిగతంగా కూడా ఉపయోగకరమైనదని, ఈ నాలుగు రోజుల శిక్షణా కాలంలో ట్రాఫిక్ రెగ్యులేటరీ చట్టం, మాండేటరీ, కాషనరీ, ఇన్ఫర్మేటరీ సిగ్నల్స్, ట్రాఫిక్ పాయింట్ మన్ డ్యూటీస్, క్రౌడ్ కంట్రోల్ వంటి అంశాలపై అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీచే పూర్తి అవగాహన కలిగించడం జరిగినదని తెలిపారు. ఈ శిక్షణ వలన ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా, మెయిన్ గేటు వద్ద, చెక్ పోస్ట్ ల వద్ద రద్దీ లేకుండా సాఫీగా అందరు తమ విధులను సక్రమంగా నిర్వహించేందుకు దోహదం చేస్తుంది అని, యస్ పిసి విభాగము పటిష్టంగా ఉండేందుకు కావలసిన అన్ని రకాల చర్యలు, యస్ పిసి



ట్రైనింగ్ సెంటర్ అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు యాజమాన్యం అందిస్తుంది అని, కావున సెక్యూరిటీ సిబ్బంది అందరు మెరుగైన వృత్తి నైపుణ్యంతో, అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ, సింగరేణి ఆస్తులు, స్థలాలను పరిరక్షి ంచాలని, సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలి అని తెలిపారు. అనంతరం ఉత్తమ ట్రైనీలుగా ఎంపిక అయిన బి.కుమారస్వామి, సి.హెచ్.శ్రీనివాసరావు లకు బహుమతి ప్రదానం గావించారు. శ్రీ జ్యోతి అనాథ వృద్ధుల శరణాలయ నిర్వాహకులకు నిత్యవసరాలను వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో డి. నారాయణరెడ్డి, ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్, ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ అధికారులు పూర్తి అవగాహనతో విధులు నిర్వర్తించాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన**

**పాల్వంచ టౌన్,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:**

జిల్లాలో నిర్వహించబడుతున్న మున్సిపల్ ఎన్నికలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా,పూర్తి స్థాయిలో పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తెలిపారు.శుక్రవారం పాల్వంచలోని ఎన్.బి.ఎస్.కళాశాలలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు నియమితులైన పోలింగ్ అధికారులు (పీఓలు), సహాయ పోలింగ్ అధికారులు (ఏపీఓలు)కు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో చిన్నపాటి తప్పిదం కూడా పెద్ద సమస్యలకు దారితీయవచ్చని అన్నారు.అందువల్ల ప్రతి పోలింగ్ అధికారి పూర్తి అవగాహనతో,బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.పోలింగ్ ప్రారంభం నుంచి ముగింపు వరకు,అలాగే ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశను రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనలు,మార్గదర్శకాల ప్రకారం కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు.ఓటింగ్ సామగ్రి నిర్వహణ,పోలింగ్ కేంద్రాల్లో శాంతిభద్రతలు, ఓటర్లకు కల్పించాల్సిన సౌకర్యాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ



వహించాలని సూచించారు.ఎన్నికల విధుల్లో పారదర్శకత,నిష్పక్షపాతత్వం అత్యంత కీలకమని,ఎన్నికల ప్రవర్తనా నియమావళిని (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) కఠినంగా పాటించాలని,ఎటువంటి అక్రమాలు లేదా అవకతవకలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.శిక్షణ కార్యక్రమంలో వివరించిన అంశాలను పూర్తిగా అవగాహన చేసుకుని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆమె తెలిపారు.శిక్షణ సందర్భంగా పోలింగ్ అధికారులు,సహాయ పోలింగ్ అధికారులు వ్యక్తం చేసిన సందేహాలను జిల్లా ఎన్నికల మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ సవివరంగా నివృత్తి చేసి, ఎన్నికల నిర్వహణపై స్పష్టత కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి శ్రీరామ్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పెయింటింగ్ వేశారు... కర్రలు తీయటం మరిచారు...

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:**

పాల్వంచ మండల పరిధిలోని కేటీపీఎస్ అంబేద్కర్ సెంటర్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న కేటీపీఎస్ స్వాగత బోర్డుకు పెయింటింగ్ పనుల కోసం ఏర్పాటు చేసిన తాత్కాలిక కట్టల నిర్మాణం, పనులు పూర్తయ్యాక కూడా ప్రమాదకరంగా అలాగే వదిలిపెట్టారు.రహదారి మధ్యలో కర్రలను అడ్డంగా ఉంచడం వలన వాహనదారులకు ప్రమాదం సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ మార్గంలో రోజూ బూడిద లారీలు,ద్విచక్ర వాహనాలు,ఆటోలు,గ్రామస్తుల రాకపోకలు ఎక్కువగా ఉంటాయని,ముఖ్యంగా రాత్రి సమయంలో ప్రమాదాల అవకాశాలు అధికంగా ఉన్నాయని వారు తెలిపారు. కాబట్టి (కేటీపీఎస్) యాజమాన్యం తక్షణమే స్పందించి,రహదారిలో అడ్డుగా ఉన్న కర్రలను తొలగించి, పెయింటింగ్ పనులు పూర్తి అయిన



తర్వాత కూడా ఇలాంటి ప్రమాదకర పరిస్థితులను నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## "కోయగట్టు"లో హోప్ 4 స్పందన...

**- దుస్తులు, పుస్తకాలు పంపిణి**

**- పాల్గొన్న జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్‌లు**

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:**







ప్రవాస భారతీయుల స్వచ్ఛంద సేవా సంస్థ హోప్4స్పందన సహకారంతో, సియస్ఆర్ ఆధ్వర్యంలో కొత్త గూడెం భద్రాచలం జిల్లా, పాల్వంచ మండలం లోని "కోయగట్టు" గ్రామాన్ని దత్తత తీసుకోవడం జరిగిందని సంస్థ ఇండియా సమన్వయకర్త డాక్టర్ రఘు ఆరికపూడి అన్నారు. శుక్రవారం నాడు మండల ప్రజా పరిషత్ పాఠశాలలోని 60 మంది విద్యార్థినీ విద్యార్థులకు,అంగన్ వాడి కేంద్రం లోని చిన్నారులకు లక్ష రూపాయల విలువైన బుక్స్, బ్యాగ్స్,ఆట వస్తువులు, స్టీల్ ప్లేట్లు, వంట పాత్రలు, పాదరక్షలు, బూట్లు ఇవ్వడం జరిగిందని, స్కూల్ కి బీరువా, రెండు డెస్క్ టేబుల్స్, చాపలు , ప్లాస్టిక్ కుర్చీలు అందించడం జరిగింది. గ్రామస్తులకు వాలీబాల్ నెట్,బాల్ ని అందించడం జరిగింది. ఇటీవల సి యస్ ఆర్ సమ్మిట్ లో భాగంగా హోప్4 స్పందన కో ఫౌండర్, ఉపాధ్యక్షులు లక్ష్మీ ్ర నరసింహం కోట, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రోత్సాహంతో ఈ గ్రామంని విజిట్ చేసి దత్తత తీసుకోవాలని భావించడం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ, సంస్థ ఇండియా సమన్వయ కర్త డాక్టర్ రఘు ఆరికపూడి, సి యస్ ఆర్ టీం సభ్యుల చేతుల మీదుగా పై వస్తువులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఇ ఓ నాగలక్ష్మీ ్ర, యం ఈ ఓ శ్రీరాం మూర్తి, ఫారెస్ట్ అధికారి సురేష్, జిల్లా అధికారులు, స్కూల్ హెడ్ బిక్షం, సి యస్ ఆర్ లైసెన్సీ డాక్టర్ వినిల్ రెడ్డి, సుమంత్, ఆదిత్య, దాట్ల సూర్య వర్మ, మహేష్ దయ్యాల, ఇన్నోవేటర్ ముప్పారపు రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు జిల్లా జట్టు ఎంపికలు

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆమెచూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తగూడెంలోని ప్రగతి మైదానం గ్రౌండ్ లో అండర్ 15 బాల, బాలికల రెజ్లింగ్ జిల్లా జట్టును ఎంపిక చేసేందుకు జిల్లాస్థాయి రెజ్లింగ్ పోటీలను నిర్వహించడం జరిగినది. ఈ ఎంపిక పోటీలలో జిల్లాలోని లు ప్రాంతాలకు చెందిన చెందిన 50 మంది బాల,బాలికలుపాల్గొనగా వయస్సు ,బరువు,ను బట్టి వివిధ కేటగిరీలలో జరిగిన పోటీలలో పాల్గొని తలపడి అత్యంత ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసారు. బాలుర విభాగంలో ఎల్ .హర్షిత్ కుమార్, బి.రాకేష్, టి.ఆకాష్, టి.శివరాం, బి. విగ్నేష్, ఇ.కిషోర్ తో పాటు గ్రీకోరోమన్ స్టైల్ బి.అరుణ్, ఎల్.రామ్ చరణ్, బి. రాము, బాలికల విభాగంలో వి.శరణ్య, వి.సాయి శృతి ల ను జిల్లా జట్టుకు ఎంపిక చేసినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆమెచూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్ పేర్కొన్నారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 8వ తేదీన ఆదివారం హైదరాబాదులో తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే అండర్15 రాష్ట్రస్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో ఈ జట్టు పాల్గొంటుందని కాశీ హుస్సేన్ పేర్కొన్నారు. రెజ్లింగ్ జాతీయ సీనియర్ క్రీడాకారుడు ఏ.వెంకట ప్రసాద్ పర్యవేక్షణలో జరిగిన ఈ ఎంపిక పోటీల కార్యక్రమంలో జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్, ఉపాధ్యక్షులు ఐ.ఆదినారాయణ, ఫిజికల్ డైరెక్టర్లు రవి, శశికళ పలువురు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## అభ్యర్థులకు ఎన్నికల ఖర్చులపై అవగాహన కార్యక్రమం

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:**



కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల ఖర్చుల నిర్వహణపై అధికారులు అవగాహన కల్పించారు.సాయంత్రం 3:30 గంటలకు పాల్వంచ డివిజన్ కార్యాలయంలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల ఖర్చుల నమోదు,నిర్వహణ విధానాలపై వివరణాత్మక సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్నికల పర్యవేక్షకుడు (అబ్జర్వర్),లెక్కలు (అకౌంట్స్) అధికారులు,కార్పొరేషన్ కమిషనర్,సంబంధిత మేనేజర్ పాల్గొని,అభ్యర్థులకు అవసరమైన సూచనలు చేశారు.



## ఆక్రమించుకుంటున్న ప్రభుత్వ భూములను కాపాడాలి

*నర్సింహులపేట,ఫిబ్రవరి06 ప్రభాతవార్త :*

మండల కేంద్రంలో ప్రభుత్వ భూములను కాపాడాలని మండల కేంద్రానికి



చెందిన బండి రమేష్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ రమేష్ బాబుకు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో వెనుక వైపు ఉన్న స్థలాన్ని కొందరు ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించి వాడుకుంటున్నారని రెవిన్యూ అధికారులు స్పందించి కాపాడాలి కోరారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకుబ్,రైతులు పాతూరి మధు రెడ్డి,బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు సురేష్,కొండ్రెడ్డి క్రాంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా యూరియా సరఫరా

### వ్యవసాయ సహాయ సంచాలకులు విజయ చందర్

*నర్సింహులపేట,ఫిబ్రవరి06 ప్రభాతవార్త :*

యూరియా సరఫరా వ్యవస్థను మరింత పారదర్శకంగా,సమర్థవంతంగా రూపొందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా బుకింగ్ యాప్ ను విజయవంతంగా అమలు చేస్తున్నామని మరిపెడ వ్యవసాయ సహాయ సంచాలకులు విజయ చందర్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంతో పాటు పెద్దనాగారం,వంతడపల గ్రామాల్లోని ఫర్టిలైజర్



దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్లు,బిల్ బుక్స్,ఈపాస్ స్టాక్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.రైతుల వివరాలను ధ్రువీకరించి యూరియాను పంపిణీ చేశారు. రైతులు యూరియా నమోదు వివరాలతో మాత్రమే యూరియాను పొందాలని, అవసరానికి మించి ఎరువుల వినియోగం నివారించాలని సూచించారు.సమతుల్య ఎరువుల వినియోగంతోనే పంట దిగుబడులు పెరుగుతాయని స్పష్టం చేశారు.మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయాన్ని తనిఖీ చేసి అధికారుల యొక్క క్రాప్ట్ బుకింగ్ యాప్ గురించి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి వినయ్ కుమార్,విస్తరణ అధికారులు మోనిక,కళ్యాణి పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలి

### ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి సమ్మయ్య గౌడ్

*నర్సింహులపేట ఫిబ్రవరి 6 ప్రభాత వార్త*

గత ఎన్నికల్లో సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఇచ్చిన హామీల మేరకు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి సమ్మె గౌడ్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ కేవలం గుర్తింపు కార్డులు ఇచ్చిన మాత్రాన ఉద్యమకారుల స ్ వ ం స ్ య ల ం వ రి ష ్క రి ం చ బ డ వ ం ని అన్నారు ఇప్పటికైనా ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని లేని పక్షాలు అందరూ ఐక్యంగా సమస్యల సాధన కోసం పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## పకీర తండ గ్రామపంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం సర్పంచ్ కైలా

*నరసింహుల పేట ఫిబ్రవరి6 ప్రభాతవార్త*

పకిర తండ గ్రామపంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దడమే నా



లక్ష ్యం అని సర్పంచ్ గూగులోత్ కైలా రవి నాయక్ అన్నారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన గ్రామసభలో సర్పంచ్ మాట్లాడుతూ పకీర తండా గ్రామపంచాయతీని పాలకవర్గం ప్రజల సహకారంతో గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి గుర్తించిన సమస్యలను వెనువెంటనే పరిష్కరించి గ్రామాన్ని మండలంలోని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చి దిద్దుతానని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కిషన్ నాయక్ వార్డు సభ్యులు లత కవిత రవి రాజేష్ సురేష్ పద్మ పరింగా తదితరులు పాల్గొన్నారు.

## నిరాహార దీక్షను విజయవంతం చేయాలి

### కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రామన్న గౌడ్

*నర్సింహులపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:*

కల్లు గీతా కార్మిక సంఘం చేపట్టే నిరాహార దీక్షను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పటేల్ రామన్న గౌడ్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు..ఈనెల 17న



హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద రాష్ట్ర కల్లు గీత కార్మిక సంఘం నిర్వహించే నిరాహార దీక్షకు గీత కార్మికులందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.గీత కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలని వారి సంక్షేమానికి బడ్జెట్లో రూ.5000 వేల కోట్లు కేటాయించాలని,కల్లు గీతా కార్మికుల అందరికీ కాటమయ్య రక్షణ కవచాలు అందజేయాలన్నారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలో భాగంగా ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన హామీలతో పాటు పలు డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల నాయకులు గాడిపెల్లి రవి,ధోనికన జంపయ్య, సురేష్,సోమన్న ,వెంకన్న ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితునికి ఆర్థిక సహాయం

*ఇనుగుర్తి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త*

ఇనుగుర్తి హైస్కూల్లో 198889 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు తమ సహచర విద్యార్థి రావిరాల గ్రామానికి చెందిన తూళ్ల జంపయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనకు ఆర్థికంగా చేయూతనీయడానికి స్నేహితుల బృందం అందరూ తలా కొంత నగదు సమకూర్చిన రూ.15వేలను తమ స్నేహితుడు తూళ్ల జంపయ్య కు తాము విద్యనభ్యసించిన ఇనుగుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో శుక్రవారం నాడు ఉపాధ్యాయ బృందం సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమం లో 198889 పూర్వ విద్యార్థులు పప్పుల వెంకన్న (టీచర్), పెద్దూరి శ్రీనివాస్, వెంకయ్య గారి లక్ష్మీనారాయణ, తుమ్మ సుజాత, పబ్బోజు శ్యామల, కారంపూరి యాకాంబ్రం,బాదే హరిప్రసాద్ సహచర పూర్వ విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం తరపున సమ్మిరెడ్డి, కే యాకయ్య ఉప్పలయ్య, సుదర్శన్ పాల్గొన్నారు.






## కార్మికులు ఈశ్రమ్‌ఖి కార్డులు పొందాలి

**ఇనుగుర్తి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

అసంఘటిత రంగంలో పని చేస్తున్న ప్రతి కార్మికుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందేందుకు ఖిఈశ్రమ్‌ఖి గుర్తింపు కార్డు ఎంతో అవసరమని



స్థానిక ఎంపిడిఓ బి.పార్థసారథి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో హక్ దర్శక్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈశ్రమ్ కార్డుల నమోదు శిబిరాన్ని ముఖ్య అతిథులు గ్రామ సర్పంచ్ తమ్మడపల్లి కుమార్, ఉపసర్పంచ్ సత్తూరి యాదగిరి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో పార్థసారథి మాట్లాడుతూ.. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశ పెడుతున్నాయని, అయితే సరైన అవగాహన లేక ప్రజలు వాటిని పూర్తిస్థాయిలో వినియోగించు కోలేకపోతున్నారు. హక్ దర్శక్ సంస్థ వారు గ్రామీణ స్థాయికి వచ్చి ఇలాంటి పథకాలపై ప్రజలను చైతన్యం పరచడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హక్ దర్శక్ సంస్థ కో ఆర్డినేటర్ వంగాల రవీందర్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, మరియు గ్రామ ప్రముఖులు మచ్చిక రవి, కుంచాల జ్యోతి, మంకాలి సలీం,సంతోష్, చెడుపాక శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యమే ప్రగతికి సోపానం

### - పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

### - కెప్టెన్ బంజర సర్పంచ్ అరెం అచ్చమ్మ

**కామేపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:**



పారిశుద్ధ్యమే ప్రగతికి సోపానమని కామే పల్లి మండలం కెప్టెన్ బంజర సర్పంచ్ అరెం అచ్చమ్మ అన్నారు. శుక్రవారం పంచాయతీ పరిధిలోని కెప్టెన్ బంజర, జింకల బంజర తదితర గ్రామాల్లో సైడ్ కాలువలలో పారిశుద్ధ్య పనులను నిర్వహించారు. పూడికతీత, మురికి నీరు తొలగింపు, చెత్త, చెదారం తొలగించి శ ం ౖభ్ వ ర చా ర ం. ర వా దా ర ం ల క ం ఇరువైపులాఉన్న పిచ్చి మొక్కలను కూడా తొలగించా రు.జెసిబి ని వినియోగించి పారిశుద్ధ్య పనులను నిర్వహించడం జరిగింది.సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పారిశుధ్య పనులలో స్థానికులు పాల్గొ న్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ అచ్చమ్మ మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.పరిసరాల పరిశుభ్రత ఆరోగ్య సంరక్షణకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుం దని స్పష్టం చేశారు.పంచాయతీలో పారిశుద్ధ్యనికి, పచ్చదనానికి, ప్రగతికి సంబంధించిన అంశాలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు.




# “కేకే” కు పెరుగుతున్న బలం...

- కాంగ్రెస్ కార్యకర్తలను ఉత్సహ పరిచిన ఎంపీ ప్రచారం
- 25వ డివిజన్లో ఇంటింటి ప్రచారం
- పెద్ద ఎత్తున పాల్గొన్న కార్యకర్తలు, నాయకులు
- ప్రతి ఇంటికి పెద్ద బిడ్డల సేవ చేస్తా అంటున్న కేకే
- డివిజన్ అభివృద్ధి నా బాధ్యత ఎంపీ రామసహాయం



**కొత్తగూడెం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:**



కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలవేళ శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి 25వ డివిజన్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 25వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి కేకే శ్రీను తరపున ప్రచారం నిర్వహించడమే కాక కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా డివిజన్లో ఏ పవర్ హౌస్ బస్తీ వాసులను ఉద్దేశించి మాట్లాడుతూ... కేకే శ్రీనును అత్యంత మెజారిటీతో గెలిపించాలని కోరారు. కేకే గెలిపించుకునే బాధ్యత మీ మీద ఉంది తర్వాత డివిజన్ అభివృద్ధిలో నేను భాగస్వామినై కార్పొరేట్ లో ఉత్తమ డివిజన్ గా తీర్చి దిద్దేందుకు సహకరిస్తానని మాటిచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తలు అంటే తనకు, పొంగులేటి గారికి సొంత కుటుంబ సభ్యులే, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా క్షణాల్లో అందుబాటులోకి వచ్చి వారిని కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేకే శ్రీను మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి మరియు డివిజన్లో తనకి వస్తున్న ఆదరణని చూసి తట్టుకోలేక కొంతమంది ప్రతిపక్ష అభ్యర్థులు కాంగ్రెస్ కార్యకర్తలని మరియు అభిమానులని బెదిరిస్తున్నట్టు తమకు సమాచారం అందుతుందని కానీ ఎవరు కూడా బెదిరింపులకు భయపడకుండా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనని గెలిపించవలసిందిగా కోరారు. ప్రతిపక్ష అభ్యర్థి ఓడిపోతామని భయంతో తమ పార్టీ అభ్యర్థులకే కండవాలు కప్పి ఇతర పార్టీల నుంచి వలసలంటు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష అభ్యర్థులు చెప్తున్నట్టు డివిజన్లో పెన్షన్లు తీయించడం గాని లేక ఇతర ప్రభుత్వ పథకాలను నిలిపివేసే అధికారం వాళ్లకు లేదని కేకే అభిప్రాయపడ్డారు. కార్యకర్తలను ఎవరెన్ని ప్రలోభాలకు గురిచేసిన, బెదిరింపులకు పాల్పడిన తన విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం 25వ డివిజన్లో ప్రచారానికి విచ్చేసిన రామ సహాయం రఘురాం రెడ్డికి, కోనేరు చిన్ని కి, ఇతర నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నేను మీ “ఆకాంక్ష”ని...

- ఆదరించి అవకాశం ఇవ్వండి
- అభివృద్ధి చేస్తా జోరుగా ఇంటింటి ప్రచారం

**కొత్తగూడెం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:**



నేను మీ బిడ్డను... మీ ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే మీకు అందుబాటులో ఉండే మీ ఆడబిడ్డను తొలిసారిగా బరిలో ఉన్న తనను ఆశీర్వదించి ఓట్లు వేసి గెలిపించాలని 11వ డివిజన్ సిపిఐ అభ్యర్థి పడాల శ్రీఆకాంక్షశ్రీ ఓటర్లను కలిసి అభ్యర్థిస్తున్నారు . కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం 11వ డివిజన్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు తన తండ్రి పడాల భవాని చూపిన అడుగుజాడల్లో నడుస్తూ రాజకీయంపై ఇష్టంతో పట్టభద్రుడు నారాయణ స్థానిక ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో బరిలో ఉన్నానని అభ్యర్థిస్తున్నారు. సిపిఐ పార్టీ మద్దతుతో బరిలో ఉన్న ఆమెకు డివిజన్ ప్రజలు అండగా నిలుస్తున్నారు.

# తాము చేసిన అభివృద్ధే శ్రీరామరక్ష...

- ఎన్నికల ప్రచారంలో కూరపాటి దంపతులు
- 14వ డివిజన్లో జోరుగా ఇంటింటి ప్రచారం

**కొత్తగూడెం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:**



గతంలో కౌన్సిలర్ గా ఉన్న సమయంలో వార్డు అభివృద్ధి కోసం తాము చేసిన అభివృద్ధి పనులే ఈసారి కార్పొరేషన్ ఎన్నికల్లో తమ గెలుపునకు శ్రీరామరక్షా అని 14వ డివిజన్ నుంచి సిపిఐ అభ్యర్థిగా బరిలో ఉన్న కూరపాటి సుధాకర్ రాజు ధీమా వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం డివిజన్లో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కొత్తగూడెం మున్సిపాలిటీగా ఉన్న సమయంలో తన భార్య విజయలక్ష్మి ౖ వార్డ్ కౌన్సిలర్ గా గెలుపొంది మున్సిపాలిటీలోని తమ వార్డును ఆదర్శవంతంగా నిలబెట్టారని, నిధులు ఉన్న లేకపోయినా అర్థమసంతో ఖర్చులతోనే వార్డు అభివృద్ధికి బాటిల్ వేయడం జరిగిందని అన్నారు. స్థానికులకు మేమున్నామని ధైర్యం ఇస్తూ దంపతులిద్దరూ చేస్తున్న మంచి పనులకు ఆకర్షితులై డివిజన్ ప్రజలంతా వారికి తమ మద్దతు తెలుపుతున్నారు. శుక్రవారం జరిగిన ఇంటింటి ప్రచారంలో ప్రజలు నీరాజనం పలికారు. అభివృద్ధికి కేరాఫ్ గా ఉన్న కూరపాటి కుటుంబానికి మేమంతా అండగా ఉంటామంటూ డివిజన్ ప్రజలు భరోసా కల్పిస్తున్నారు.

# సత్తుపల్లిలో ఊపందుకున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారం...

- పోటా పోటీగా ప్రచారం నిర్వహించిన, ఐడిసి చైర్మన్, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు...

**సత్తుపల్లి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :**



సత్తుపల్లి నియోజకవర్గంలో సత్తుపల్లి కల్లూరు మున్సిపాలిటీలకు ఈనెల 11వ తేదీన ఎన్నికలు నిర్వహించనుండటంతో ప్రచార గడువు కేవలం రెండు రోజులు ఉండటంతో ప్రధాన రాజకీయ పార్టీలుగా చెందిన వారు నేతలు మున్సిపాలిటీలోని వీధుల్లో తమ అభ్యర్థులు గెలుపు కోసం శుక్రవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. పై రెండు నియోజకవర్గాల్లో ప్రతి వార్డులో త్రిముఖ పోటీ ఉన్నప్పటికీ ప్రధానంగా అధికార కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మధ్య నువ్వా నేనా అన్నట్టుగా పోటి తీవ్రంగా జరుగుతుంది. సత్తుపల్లిమున్సిపల్ చైర్మన్ గిరి జనరల్ మహిళకు రిజర్వుకాగా, కల్లూరు చైర్మన్ పీఠం ఎస్టి లా కు కేటాయించారు. ఎన్నికల పోలింగ్ తేదీ దగ్గరపడటంతో ప్రచార గడువు 9వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు ముగుస్తుండటంతో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను మెజారిటీ ఓట్లతో గెలిపించాలని తపనతో రాష్ట్ర ఐడిసి చైర్మన్ మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి మువ్వ విజయ్ బాబు, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, లు శుక్రవారం మున్సిపాలిటీలోని ఒకటే, రెండు, మూడు, ఆరు, వార్డుల్లో రంగంలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులు మట్ట ప్రసాదు, నాయుడు రాధిక, బొంతు సుమలత, తోట సుజలా రాణి, తదితరుల గెలుపు కోసం ఆయా వార్డుల్లో ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటర్లను హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అలాగే కెసిఆర్ ప్రభుత్వంలో మున్సిపాలిటీలో గత పదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తూ ఓటర్లను కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జి డిసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం లు రెండో వార్డు మూడో వార్డు ఆరో వార్డు 15వ వార్డులలో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థులు వీరపనేని రాధికా బాబి, కూసంపుడి మాధురి, చిన్నంశెట్టి రాజ్యలక్ష్మి, అక్షింతల వెంకట్రామయ్య ల గెలుపు కోసం ఆయా వార్డులలో తమ పాలనలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తుపై ఓట్లు వేయాలని వారు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వల్లభనేని పవన్, ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మీ ఇంట్లో పెద్ద కొడుకునవుతా!

- మీ ప్రతి కష్టంలో భాగస్వామిగ మారతా..
- ఒక్కసారి అవకాశం ఇవ్వండి.. ఐదేళ్లు మీ ఇంటి మనిషినై సేవ చేసుకుంటా..
- ఈ సర్కారు మనదే.. శీనన్న మనకు అండదండగా నిలిచాడు..
- మీరు నాకు వేసే ఓటు.. మన ఊరి అభివృద్ధికి తొలి మెట్టు..
- 7వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి బుర్రా మహేష్..

**ప్రభాతవార్త, ఖమ్మం రూరల్ :**

కష్టం తెలిసిన వాడిని.. కన్నీళ్ల రుచి చవిచూసినవాడిని.. గంజి నీళ్ళ విలువ తెలిసినోడిని.. మీ ఇంట్లో ప్రతి ఇబ్బందినీ ఆలకించగలిగిన వాడిని.. “అన్న“ అని ఆప్యాయంగా పిలిస్తే ఎందరినో చేరదీసినోడిని.. అడగకుండానే మన ఊరికి సేవ చేసినోడిని.. మీ అందరి తలలో నాలుకలా మెదులుతున్న వాడిని.. ఇప్పుడు మీకు మరింత సేవ చేసుకోవడానికి మీ ముంగిటికి వచ్చి మీ ఆశీర్వాదం కోసం నిలుచున్నానని ఎదులాపురం మున్సిపాలిటీ లోని 7 వ వార్డు నుండి కాన్సిలర్ గా పోటీ చేస్తున్న బుర్రా మహేష్ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు..మీరు ఓటేసి ఆదరిస్తే మీకు, మన ఊరికి మరో ఐదేళ్ల పాటు సేవ చేసుకునే అదృష్టం కోసం అభ్యర్థిస్తున్నా.. మీ ఇంటింటికీ తిరుగుతూ సమస్యలు రాసుకుంటున్నా.. నా పుస్తకంలో రాసుకున్న మన ఊరి ప్రతి సమస్య నా ఇంటి సమస్యలా భావిస్తున్న.. అన్ని ఇబ్బందుల పరిష్కారానికి నాదే బాధ్యత.. మన ఊరిలో ఉన్న ప్రతి అవ్వకు చెబుతున్న.. ప్రతి తాతకు మాటిస్తున్నా.. అక్కా, చెల్లెళ్ళు, అన్నదమ్ములందరికీ వాగ్దానం చేస్తున్న.. ఇక మీదట మన ఊరిని అద్దంలా తీర్చిదిద్దే బాధ్యత నాది.. మీ ఇంటి చుట్టు పక్కల ఉన్న అన్ని ఇబ్బందులను నా భుజాన వేసుకుని పరిష్కరిస్తా.. నేను ఒక్కసారి మాట ఇచ్చానంటే మడమ తిప్పనని మీ అందరికీ తెలుసు.. ఇచ్చిన ప్రతి హామీని నా ఇంటి సమస్యలా భావించి నెరవేరుస్తా.. రాష్ట్రంలో మన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది.. లోకల్ లో మనల్ని కంటికి రెప్పలా కాపాడుకునే పులి బిడ్డ పొంగులేటి శ్రీనన్న మన వెంటే ఉన్నాడు.. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి.. మీ ఇంటికి పెద్ద కొడుకులా మీ ఇంటికి కావలి నిలుచుంటా.. ఈ ఐదేళ్ల పాటు మీకు సేవకుడిలా మారి నా జన్మ



సార్థకం చేసుకుంటా.. ఏ పదవీ లేకుండానే ఊరికి, ఊళ్ళో ప్రతి ఇంటికి ఎంతో సేవ చేసిన వాడిని.. అధికారం చేతిలో ఉంటే ఇంకా ఎంతో చేయగలనన్న విశ్వాసం ఉంది.. ఇందుకోసం మీ అమూల్యమైన ఆశీర్వాదం నాకు కావాలి.. మీ విలువైన ఓటుతో నన్ను దీవిస్తే మీకు, ఈ ప్రభుత్వానికి వారధిలా నిలుచుని మన గుర్రాలపాడు అభివృద్ధిని గుర్రంలా పరుగులు పెట్టించే బాధ్యతను నా భుజ స్కందాలపై వేసుకుంటా.!

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జె.వి రత్నం జన్మదిన వేడుకలు

**వైరా టౌన్ ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త):**

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వరసిద్ధి వినాయక మందిరంలో ఉదయం పూజల అనంతరం (తెలంగాణ రాష్ట్ర)వార్త రీజినల్ మేనేజర్ జాగు వెంకటరత్నం పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి వెంకటరత్నం కి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నిరుపేదలైన వయసు మళ్ళిన పెద్దవారికి దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో వైరా టౌన్ వార్త రిపోర్టర్ నల్లమోతు శ్రీనివాసరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు, కోశాధికారి చెరుకూరి శ్రీనివాసరావు, ట్రెజరర్ గద్దె నీరజ, ఎం నాగమణి, మాదినేని దుర్గాప్రసాద్, రంగా సత్యనారాయణ, పుప్పాల అనంతరామయ్య, రేచర్ల




పుల్లయ్య, మాదినేని నాగరాణి, మాదినేని కిషోర్, మాదినేని రామనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి పెద్ద కొడుకు నవ్వుతా....!!

**- అందరికీ అందుబాటులో ఉంటా... ఆదరించండి.. గెలిపించండి..!**

**- 28వ డివిజన్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి మైబాలి సాహెబ్ మహ్మద్‌కి అపూర్వస్పందన**





ప్రభాతవార్త, ఖమ్మం రూరల్ : విద్యావంతుడు, స్నేహశీలి, ప్రతి ఒక్కరికి సుపరిచితుడు. ఐన మై బాలి సాహెబ్ మహమ్మద్ ఎదులాపురం మున్సిపాలిటీ లోని 28వ డివిజన్ లో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఆయనకు ఆ డివిజన్లోని ప్రజలు నుండి అపూర్వ స్పందన లభిస్తుంది . ఎక్కడికి వెళ్లినా ఆప్యాయంగా అన్నా అంటూ మహిళలు, యువకులు పలకరిస్తూ భుజం తడుతున్నారు.. దీంతో మిగతా పార్టీల అభ్యర్థుల కంటే మై బాలి సాహెబ్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. దాదాపు ఆయన గెలుపు ఖాయమైనట్లేనని ఆ వార్డులోని ఓటర్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను ఇంటింటికి చెబుతూ ఓటర్ల మనసును దోచుకుంటున్నారు. బి ఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధి పనులను, ఆయన వ్యక్తిగతంగా చేసిన సేవా కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మైబాలి సాహెబ్ ముందంజలో ఉన్నారు . బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న ఆయనకు సిపిఎం, తెలుగుదేశం పార్టీలు కూడా మద్దతు ఇస్తున్నందున ఆ వార్డులో ఆయా పార్టీ సానుభూతిపరులు, ఓటర్లు ఆయనకు వెన్నంటి నిలుస్తున్నారు.. ముఖ్యంగా ఆ వార్డులోని వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, రైతులు ఆయన అడుగులో అడుగు వేస్తూ ప్రోత్సహిస్తున్నారు.. అందరికీ సుపరిచితుడు కావడంతో ఏ ఇంటికి వెళ్లిన మైపాలి సాహెబ్ కు ఆ ఇంటి బిడ్డ వలె ఆదరాభిమానాలు,, ప్రేమను కురిపిస్తున్నారు..దీంతో గత వారం రోజులుగా చేస్తున్న ప్రచారం ముమ్మరంగా ముందుకు సాగుతుంది.. అంతేకాకుండా కులమతాలకు అతీతంగా ప్రజలు ఆయనను ఆదరిస్తున్నారు... అభిమానిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఉన్నందున బాకీ కార్డు పేరుతో ముద్రించిన కాంగ్రెస్ బాకీ కార్డులను ఆయన ప్రతి ఓటరుకు అందిస్తున్నారు . అదేవిధంగా తాను గెలిచాక వార్డులో చేపట్టబోయే అభివృద్ధి పనులను వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేస్తున్నారు.. ఆ వార్డులో ఆయన చేస్తున్న ప్రచారానికి ప్రజలు ముగ్ధులై ఆయనకు ఘన స్వాగతం పలుకుతున్నారు..కందాల ఉపేందర్ రెడ్డి సహకారంతో గతంలో తాను ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టాన ని, తాను సొంతంగా చేసిన సేవా కార్యక్రమాలు అనేక ఉన్నాయని వాటిని గుర్తించి తనను ఆదరించాలని, తనను గెలిపిస్తే అనునిత్యం అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తిని అని చెబుతున్నాడు. అర్ధరాత్రి ఆపద వచ్చిన తాను అందుబాటులో ఉంటానని ప్రజలకు చెబుతూ ముందుకు సాగుతున్నాడు... 28వ వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు చేపడతానని, వీధి దీపాలు ఏర్పాటు చేస్తానని, ప్రతినిత్యం సైడ్ కాలవను శుభ్రం చేపిస్తానని, ముత్యాలమ్మ గుడికి, మైసమ్మ గుడికి తన సొంత ఖర్చులతో బోర్లు వేయిస్తానని, శ్రీరామ్ నగర్ కు నారపొంగు బజారు నుండి కొత్తగా లింక్ రోడ్డు నిర్మిస్తానని లాంటి అనేక హామీలను ఇస్తూ ఓటర్ల మనసులను దోచుకుంటున్నాడు..ఆయన చెప్పే మాటలను విశ్వసిస్తున్న ఓటర్లు, స్థానిక ప్రజలు ఆయన వెన్నంటి నడుస్తున్నారు. గతంలో తాను చేసిన సహాయాలను, ఆర్థిక ప్రోత్సాహాలను గుర్తు చేసుకుంటూ మైపాలి సాహెబ్ కె తమ ఓటు అంటూ ఆ వార్డులోని ఓటర్లు పేర్కొంటున్నారు...

# రెండు మున్సిపాలిటీల్లో బిజెపి సత్తా చూపిస్తాం...

**- మున్సిపాలిటీల అభివృద్ధికి కేంద్రం నుండి భారీ నిధులు...**

**- కల్లూరు సత్తుపల్లి రోడ్ షోలో బిజెపి నేత పొంగులేటి...**



**సత్తుపల్లి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :**

సత్తుపల్లి నియోజకవర్గంలో ఈ నెల 11వ తేదీన జరుగుతున్న సత్తుపల్లి కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థులు విజయం సాధించిభారతీయ జనతా పార్టీ తమ సత్తా నిరూపిస్తుందని తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల కో ఇన్చార్జి మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగిలేటి సుధాకర్ రెడ్డి జోష్యం చెప్పారు. మున్సిపాలిటీలో ఎన్నికల్లో భాగంగా శుక్రవారం కల్లూరు పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారీ ర్యాలీలో ఆయన ఓపెన్ టాప్ వాహనంపై ప్రజలకు అభివాదం చేస్తూ పాల్గొన్నారు. మున్సిపల్ పుర పోరు లో భాగంగా కల్లూరు, సత్తుపల్లి, పురవీధుల్లో బిజెపి శాపట్టిన ఈ శక్తి ప్రదర్శన పలువురిని ఆకర్షించింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో పొంగులేటి మాట్లాడుతూ ఢిల్లీ నుంచి ప్రధాని నరేంద్ర మోడీ పంపిస్తున్న కోట్లాది రూపాయల నిధులు దారి మళ్లిస్తూ కేంద్ర పథకాలు కు తమ స్టిక్కర్లు వేసుకొని ఘనకారంగా చెప్పుకుంటున్నారని ఈ మోసపూరిత విధానాలు ఇక సాగనివ్వమని పొంగులేటి హెచ్చరించారు. మున్సిపాలిటీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమృత పథకం ,స్వచ్ఛభారత్ మిషన్, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, వంటి పథకాల ద్వారా భారీ నిధులు కేటాయిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను ఇతర సంస్థలకు మళ్లిస్తూ నిర్వీర్యం చేస్తుందని ఆయన ఆరోపించారు. కల్లూరు మున్సిపాలిటీ దుమ్ము, ధూళి తో సరైన డ్రైనేజీ లేక అల్లాడుతుంటే పాలకులు పట్టించుకోవట్లేదు అని, పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వంపై కూడా పొంగులేటి ధ్వజమెత్తారు. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ ప్రభుత్వాన్ని కెసిఆర్ కుటుంబం స్వలాభం కోసం వాడుకొని రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా మార్చిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ డిఆర్ఎస్ రెండు పార్టీలు డిఎన్ఏ ఒకటేనని అవి కుటుంబ పార్టీలని కేవలం దొందు దొందేనని పొంగులేటి ఆరోపించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పాలన లో ప్రజలకు చేసింది శూన్యం అని, రేపు జరిగే సత్తుపల్లి కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారని, పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు.

**- సత్తుపల్లిలో....**

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా సత్తుపల్లి ఎన్నికల ప్రచారానికి శుక్రవారం వచ్చిన తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల కో ఇన్చార్జి డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి పట్టణంలోని విరాట్ నగర్ ప్రాంతంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలని చూశారు, రేపు జరిగే ఎన్నికల్లో బిజెపి పార్టీని ఆదరించండి మా పాలనలో మీకు అన్ని మంచి పనులు చేయిస్తామని వారికి వివరించారు. ఆరు గ్యారంటీలు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత మాటల చెప్పి ప్రజలను వంశించిందని సుధాకర్ రెడ్డి ఆరోపించారు. బిజెపి అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి సహకరించండి అని తాను ఢిల్లీ నుండి గల్లీ వరకు పని చేయించగల సత్తా గల నాయకుడిని ఈ సందర్భంగా ఓటర్లకు పొంగులేటి సుధాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఉప్పల శారద, దొంగల సత్యనారాయణ బిజెపి జిల్లా కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు గుత్తా వెంకటేశ్వర్రావు, నాయుడు రాఘవరావు, యాపా సీతయ్య ,సురేందర్ రెడ్డి, నున్న రవికుమార్ ,బోయల వెంకట్ , వివి రమేష్, గుమ్మ రామకృష్ణ ,ఆపద వెంకట రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**- కాంగ్రెస్ మోసపూరిత మాటలకు బుద్ధి చెప్పాలి**

**- కాంపెల్లి సంధ్య గెలుపు కోసం రేగా విస్తృత ప్రచారం**

పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అహర్నిశలు పనిచేసే పోరాడి సాధించుకున్నామని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిందని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పాల్వంచ 8 వ డివిజన్లో కాంపెల్లి సంధ్య గెలుపు కోసం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కార్పొరేషన్ ఎన్నికల్లో మరల మోసం చేయడానికి కాంగ్రెస్ కుట్రలు చేస్తుందని, ప్రజలు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. మాయమాటలు చెప్పి మభ్యపెట్టి ప్రలోభాలకు గురి చేసేవారికి కర్రు కాల్చి వాత పెట్టాలని, ప్రజలు విజ్ఞతతో ఆలోచించి బిఆర్ఎస్ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మరల రాష్ట్రంలో రాబోయేది టిఆర్ఎస్ ప్రభుత్వమే అని, వార్డులు అభివృద్ధి చెందాలంటే కేవలం బిఆరేస్ తోనే సాధ్యమని అన్నారు. పార్టీ తరఫున బరిలో ఉన్న కనకేష్ పటేల్ సతీమణి సంధ్యకు మీ అందరి ఆశీర్వాదం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# మిర్యాల అనూషకు జననీరాజనం..

**- ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ అభ్యర్థి**

**- గెలుపు దిశగా అనూష పయనం**

కొత్తగూడెం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ మద్దతుతో కార్పొరేషన్ ఎన్నికల బరిలో పోటీ చేస్తూ 13వ డివిజన్ అభ్యర్థిగా ఉన్న మిర్యాల అనుషకు జనం నిరాజనం పలుకుతున్నారు. యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందంటూ ప్రస్తుతం జరుగుతున్న కార్పొరేషన్ ఎన్నికల్లో బరిలో ఉన్న యువ అభ్యర్థులు, పట్టభద్రుడు పోటీ చేస్తుండటంతో ప్రజలు వారికి మద్దతు పలుకుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అండదండలతో మంత్రి పొంగులేటి ఆశీర్వాదంతో బరిలో ఉన్న మిరియాల అనుష శుక్రవారం డివిజన్ పరిధిలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే అభివృద్ధి జరుగుతుందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ డివిజన్ అభివృద్ధి కోసం తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తనను గెలిపిస్తే కార్పొరేషన్ లోనే 13వ డివిజన్ ను ఆదర్శవంతంగా నిలుపుతానని వాగ్దానం చేస్తున్నారు. అతి చిన్న వయసులో రాజకీయాల్లోకి అడిగిపెట్టిన ఆమెకు ప్రజలంతా మద్దతు పలుకుతున్నారు దీంతో అనూష గెలుపును ఎవరు ఆపలేరని ఆమె గెలుపు నల్లేరుపై నడికే అంటూ స్థానికులు చర్చించుకుంటున్నారు.



## చింతిర్యాల కాలనీ పంచాయతీని సందర్శించిన డిఎల్ పిఓ



**అశ్వాపురం, ప్రభాతవార్త ఫిబ్రవరి 06:**

చింతిర్యాల కాలనీ గ్రామ పంచాయతీని శుక్రవారం డిఎల్ పిఓ రమణారావు, ఇన్చార్జి ఎంపీడీవో ముత్యాలరావు సందర్శించారు. గ్రామపంచాయతీలో జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన అధికారులు గ్రామపంచాయతీ భవనం తొందరగా పూర్తి చేసి పాలకవర్గానికి అప్పజెప్ప వలసిందిగా కాంట్రాక్టర్ ఆదేశించారు. అలాగే 1992లో నిర్మించిన వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు వచ్చిందని సర్పంచ్ ఉప సర్పంచ్ ఆయన దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించి ఆర్ బ్ల్యూఎస్ ఈఈ తో చరవాణిలో మాట్లాడి దానిని వెంటనే కొత్తది పునర్నిర్మాణం చేపట్టే విధంగా కృషి చేయాలని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఈ వేసవికాలంలో మంచినీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలని గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించాలని, ఎన్ఆర్ఈజీఎస్ పనులను గుర్తించేటప్పుడు పాలకవర్గానికి తెలియజేయాలని ఫీల్డ్ అసిస్టెంట్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొరస అలివేలు ఉప సర్పంచ్ వెన్న అశోక్ కుమార్ కార్యదర్శి సవలం శాంతి ఫీల్డ్ అసిస్టెంట్ కురసం శ్రీను సండ్రల బోరు కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

## మణుగూరులో ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేసిన డీఎంఅండ్ హెచ్ వో డాక్టర్ తుకారం రాథోడ్



**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 06:**

మణుగూరు పట్టణంలో శుక్రవారం ప్రైవేట్ ఆసుపత్రుల పనితీరును పర్యవేక్షి ంచడంలో భాగంగా జిల్లా వైద్య అండ్ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డాక్టర్ తుకారాం రాథోడ్ పలు ప్రైవేట్ ఆసుపత్రులను సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్ప్రింగ్ మ్యాటర్నిటీ హాస్పిటల్ ని సందర్శించి ఆసుపత్రిలో ఎఫ్ ఫారమ్ ఆడిట్ నిర్వహించి, సంబంధిత రికార్డుల నిర్వహణను పరిశీలించారు. గర్భిణీ మహిళలను సాధారణ ప్రసవం వైపు ప్రోత్సహించాలని అయన సూచించారు. అలాగే సాధారణ ప్రసవం ప్రయోజనాలపై అవగాహన కల్పించే మెటీరియల్‌ను ఆసుపత్రిలో ప్రదర్శించాలని సూచించారు. అనంతరం ఆయన సాయి మమతా జనరల్ హాస్పిటల్ ను కూడా సందర్శించి ఈ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, సిబ్బంది అందుబాటు, రోగుల భద్రత, శుభ్రత ప్రమాణాలు మరియు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సేవలు అందిస్తున్న విధానాన్ని పరిశీలించారు. ప్రైవేట్ ఆసుపత్రులు ఆరోగ్య శాఖతో సమన్వయం పాటిస్తూ, నాణ్యమైన మరియు నైతిక వైద్య సేవలు ప్రజలకు అందించాలన్నారు. ఈ తనిఖీలు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష ్యంగా నిర్వహించబడినట్లు తెలిపారు. అయన తో పాటు మణుగూరు పిహెచ్ సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నిశాంత్ రావు , మోహన్ డిపిఎమ్ వో గొంది వెంకటేశ్వర్లు, హెచ్ ఈ ఓ పరంగని, హెచ్ఈ తదితరులు పాల్గొన్నారు.

## వలన ఆదివాసీ గ్రామంలో హెల్త్ క్యాంప్



**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 06:**

మణుగూరు మండలంలో ని వలస ఆదివాసి గ్రామం రేగులగండిలో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ఆరోగ్య శిబిరం (హెల్త్ క్యాంప్) నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం లెప్రసీ (కుష్టు వ్యాధి) పై ప్రజలకు అవగాహన కల్పించి, వ్యాధి పట్ల అపోహలు తొలగించేలా వివరించారు. లెప్రసీ పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని, లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందాలని తెలియజేస్తూ గ్రామస్తుల చేత ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఫ్రైడే డ్రై డే కార్యక్రమం సందర్భంగా గ్రామంలోని ఇళ్లలో ఉన్న నీటి నిల్వ కంటైనర్లను పరిశీలించి, దోమల పెరుగుదలను అరికట్టేందుకు అవసరమైన సూచనలు ఇచ్చారు. నీటి నిల్వలను శుభ్రంగా ఉంచడం, కంటైనర్లను కప్పి పెట్టడం వంటి జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పరంగిణి హెల్త్ ఎడ్యుకేటర్, ఫన్ సత్తెమ్మ, హెచ్ వీ జానకి, రాంప్రసాద్, కృష్ణ, ఏ వీ లక్ష్మీ ్మ, ఇందిరా, శారద తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం కార్యక్రమం



**అశ్వాపురం, ప్రభాతవార్త, పిబ్రవరి 06:**

మల్లెలమడుగు గ్రామ పంచాయతీ లోని అంగన్వాడీ కేంద్రంలో సోమవారం అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న చిన్నారులకు సర్పంచ్ మచ్చా నరసింహరావు చేతుల మీదుగా అక్షరాభ్యాసం నిర్వహించారు. చిన్నారుల విద్యా జీవితం సక్రమంగా ప్రారంభం కావాలని ఆకాంక్షి స్తూ ఆశీర్వదించారు. అదే విధంగా చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని కూడా నిర్వహించి, బాలల ఆరోగ్యం, పోషణపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సెక్టార్ సూపర్వైజర్ ధనలక్షి ్మ తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రెడ్డి అరుణ, ఎంపీపీ ఎస్ స్కూల్ ఎస్‌జీటీ శ్యాంసుందర్, చిన్నారులు, వారి తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా చిన్నారుల్లో విద్యపై ఆసక్తి పెరగడమే కాకుండా, తల్లిదండ్రుల్లో కూడా అవగాహన మరింత పెరుగుతుందని తెలిపారు.

## నూతన నర్సరీ నిర్మాణ పనులు ప్రారంభం

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 06:**



గొందిగూడెం గ్రామ పంచాయతీలో సర్పంచ్ తాటి వెంకటలక్షి ్మ ఆధ్వర్యంలో నూతనంగా గ్రామ పంచాయతీలో నర్సరీ ఏర్పాటు చేయటానికి, నర్సరీ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం చేశారు. సర్పంచ్ తాటి వెంకటలక్ష్మి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగయ్య, పంచాయతి కార్యదర్శి మధుసూదన్ రావు, టెక్నికల్ అసిస్టెంట్, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బ్యాలెట్ పేపర్స్ స్ట్రాంగ్ రూమ్ అర్మ్డ్ గార్డు తనిఖీ చేసిన అడిషనల్ డీసీపీ

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:** ఖమ్మం రూరల్ మండలం పెద్ద తండాలోని



ప్రియదర్శిని ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలోని ఏర్పాటు చేసి ఏదులాపురం మునిసిపాలిటీ ఎన్నికల బ్యాలెట్ పేపర్స్ స్ట్రాంగ్ రూమ్ అర్మ్డ్ గార్డును అడిషనల్ డీసీపీ లా ఆర్డర్ ప్రసాద్ రావు శుక్రవారం సందర్శించి తనిఖీ చేశారు. నిరంతర అప్రమత్తంగా ఉండాలని పోలీసు సిబ్బందికి సూచించారు.




# నాణ్యతే ముఖ్యం

**- మణుగూరు ఏరియాలో పర్యటించిన ఈ డీ (కోల్ మూవ్ మెంట్) అండ్ చీఫ్ విజిలెన్స్ అధికారి బి. వెంకన్న జాదవ్**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 06:**



బొగ్గు పరిణామం కన్నా నాణ్యత ముఖ్యం అని, వినియోగదారుల సంతృప్తే సింగరేణి లక్ష ్యం అని ఈడీ (కోల్ మూవ్ మెంట్ ) అండ్ చీఫ్ విజిలెన్స్ అధికారి శ్రీ బి. వెంకన్న జాదవ్ అన్నారు. అయన శుక్రవారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. అనంతరం ఆయన ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్, జిఎం (మార్కెటింగ్ అండ్ కో ఆర్డినేషన్) టి. శ్రీనివాస్, జిఎం( క్వాలిటీ) ఏ. రవి కుమార్ , కొత్తగూడెం రీజియన్ జిఎం( క్వాలిటీ) జె వెంకట రమణలతో కలిసి స్థానిక జిఎం కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని గనుల ఉన్నత అధికారులు, అధికారులతో పవర్ పాయింట్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ బొగ్గు మార్కెట్లో వినియోగదారులు తమకు అవసరమైన నాణ్యమైన బొగ్గును మాత్రమే వినియోగిస్తున్నారని, కనుక బొగ్గు పరిణామం కన్న బొగ్గు నాణ్యతా ప్రమాణాల పెంపుదలకు ప్రతి అధికారి, ఉద్యోగి గట్టి చర్యలు తీసుకోవాలని ఈ విధంగా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తేనే సింగరేణి సంస్థకు భవిష్యత్తు ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన పాలసీ విధానం ద్వారా గతంలో బొగ్గు గనుల తవ్వకం కేవలం ప్రభుత్వ సంస్థలైన కోల్ ఇండియా ఎస్ సీసీల్ పరిధిలో ఉండేదన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం 2020 నుండి ప్రైవేటు సంస్థలకు కూడా బొగ్గు గనులను వేలం వేయడం ప్రారంభించిందన్నారు. తక్కువ ఖర్చుతో బొగ్గ సింగరేణిలో ఒక టన్ను బొగ్గు ఉత్పత్తికి సగటున రూ. 3,400 నుండి రూ.4,000 వరకు ఖర్చవుతుండగా, వినియోగదారులకు నాణ్యతను బట్టి (గ్రేడ్) సగటున రూ.4,800 పై చిలుకు ధరకు విక్రయిస్తున్నారు. మరోవైపు, కోల్ ఇండియాలో బొగ్గు నిల్వలు భూమికి తక్కువ లోతులో ఉండటం, ఓపెన్ కాస్ట్ గనులు ఎక్కువగా ఉండటం వల్ల, వారు టన్ను బొగ్గును సుమారు రూ.1,600 నుండి రూ.2,500 ప్రారంభ ధరలకే (గ్రేడ్‌ను బట్టి) అందించగలుగుతున్నారు. ఈ భారీ ధరల వ్యత్యాసం కారణంగా, మార్కెట్‌లో సింగరేణి బొగ్గును కొనుగోలు చేయడానికి వినియోగదారులు కొంత వెనుకాడాల్సి వస్తోందన్నారు. ఈ విదేశీ బొగ్గు దిగుమతుల నుండి ఎదురవుతున్న పోటీని తట్టుకోవడం సింగరేణికి ప్రస్తుతం ఒక ప్రధాన సవాలుగా మారిందన్నారు. వినియోగదారులు (ముఖ్యంగా థర్మల్ పవర్ ప్లాంట్లు) బొగ్గులోని జీసీవీ ఆధారంగా ధర చెల్లిస్తారని అన్నారు. బొగ్గులో మట్టి, రాళ్లు కలిస్తే గ్రేడ్ పడిపోతుందని, దీనివల్ల సింగరేణికి ఆదాయ తగ్గుతుందన్నారు. బొగ్గుతో పాటు వచ్చే మట్టి, రాళ్లు కలవకుండా చూడాలన్నారు. లోడింగ్ పాయింట్ల వద్ద కఠినమైన తనిఖీలు చేపట్టాలి. గ్రేడ్ పడిపోకుండా మైనింగ్ దశలోనే జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే వినియోగదారులకు జి13 కంటే ఎక్కువ నాణ్యతా గల బొగ్గును మాత్రమే సరఫరా చేసేలా చర్యలు చేపట్టలాని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎంబి. శ్రీనివాస చారి , ఏఎస్ఓ డి. వెంకట రామరావు, ఏజిఎం (ఐఈడి) సిహెచ్. రాంబాబు, ఏరియా ఇంజినీర్ ఆర్. శ్రీనివాస్ పీకే ఓసీ ప్రాజెక్ట్ అధికారి ఎం. రమేశ్, మణుగూరు ఓసి పీ వో ఈ. శ్రీనివాస్, ఏజెంట్ కొండాపురం వేణు మాధవ్, డిజిఎం(పర్సనల్) ఎస్. రమేశ్ , ఇతర ఉన్నత అధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి

**- భద్రాచలం అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సైదులు**



**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 6:**

గ్రామీణ వైద్యులైన ఆర్ఎంపీలు, పీఎంపీలు రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని భద్రాచలం అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ సైదులు సూచించారు. జూలూరుపాడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గుండెపుడి ఆరోగ్య ఉప కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. గ్రామంలో జరుగుతున్న డ్రై డే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మండలంలోని గ్రామాల్లో ఉన్న ఆర్ఎంపీలు, పీఎంపీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని పరిమితికి మించి వైద్యం చేయరాదని సూచించారు. అదేవిధంగా హైడోస్ యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్స్, పెయిన్ కిల్లర్స్ మందులను ఇవ్వకూడదని సూచించారు. రోగులకు ఫ్లూయిడ్స్ కూడా ఇవ్వకూడదని, క్లినిక్ నిర్వహించరాదని తెలిపారు. పీఎంపీలు, ఆర్ఎంపీలు పేరుకు ముందు డాక్టర్ పదం వాడకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తేజశ్రీ, హెల్త్ సూపర్వైజర్ రత్నకుమార్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణ, అశోక్, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# రహదారుల ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించాలి

**- ప్రజల రాకపోకలకు అసౌకర్యం కలిగించకూడదు**

**- పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి, ఎంపీఓ తులసీరామ్**

**- "వార్త" కథనానికి స్పందన**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 6:**







మండల కేంద్రంలోని ప్రధాన రహదారితో పాటు పాపకొల్లు క్రాస్ రోడ్ , జూలూరుపాడు గ్రామంలోకి వెళ్లి రావిచెట్టు బజార్, చంద్రుగొండ క్రాస్ రోడ్డు కూడళ్ళలో రోడ్లను ఆక్రమించటం చట్టరీత్యా నేరమని పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి, మండల పంచాయతీల అధికారి తులసీరామ్ వ్యక్తం చేశారు. శుక్రవారం ప్రచురితమైన "ఆ రోడ్లపై ప్రయాణం నిత్యం ప్రమాదకరం" అనే "వార్త" దినపత్రిక కథనానికి అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా వారు వేర్వేరుగా ప్రభాతవార్త విలేఖరితో మాట్లాడారు. మండల కేంద్రమైన ప్రధాన రహదారి, చంద్రుగొండ వైపు, పాపకొల్లు వైపు, జూలూరుపాడు గ్రామంలోకి వెళ్లే మార్గాలు నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటాయని అన్నారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న సైడ్ డ్రైన్ దాటి రోడ్లపై వరకు ఆక్రమించడం చట్టరీత్యా నేరమన్నారు. రోడ్లను ఆక్రమించడం వలన వాహనాల రాకపోకలకు తీవ్ర అసౌకర్యం ఏర్పడుతుందని, రోడ్ల ఆక్రమణల వలన ప్రమాదాలు జరగడానికి కారణంగా మారుతాయని అన్నారు. రహదారుల నిబంధనలకు విరుద్ధంగా రోడ్లను ఆక్రమించిన వారు స్వచ్ఛందంగా తక్షణమే ఆక్రమణలను తొలగించాలని, సైడ్ డ్రైన్లను దాటి ముందుకు రాకుండా ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని వారు కోరారు. లేనిపక్షంలో సంబంధిత శాఖల ఇంజనీర్లు, అధికారుల సమన్వయంతో సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలి

**- పరిశీలించిన జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు**

**పాల్వంచ, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల–2026 ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణను జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు పరిశీలించారు. వివిధ కళాశాలలను సందర్శించిన వెంకటేశ్వరరావు, పాల్వంచ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కెఎల్ఆర్ జూనియర్ కళాశాల, అలాగే భద్రాచలం పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ జూనియర్ కళాశాలలను సందర్శించి, పరీక్షల నిర్వహణను తనిఖీ చేసి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారి వెంకటేశ్వరరావు, పరీక్షలను బోర్డు నిబంధనల ప్రకారం పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా అన్ని వసతులు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. దీంతోపాటు పరీక్షల ఐదవ రోజు ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో కలిపి మొత్తం 1804 మంది విద్యార్థులకు గాను 1730 మంది విద్యార్థులు హాజరైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ కార్యాలయం తెలిపింది. పరీక్షలు ఇప్పటివరకు శాంతియుతంగా, సక్రమంగా జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు.

# కొత్తగూడెం గడ్డపై ఎగిరేది ఎర్ర జెండానే

**- కార్పొరేషన్ అభివృద్ధికి సిపిఐనే దిక్సూచి**

**- అహంకారులకు కార్పొరేషన్ ఎన్నికలు గుణపాఠం కావాలి**

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**- కూనంనేని రోడ్ షోలు, ప్రచార సభలకు అపూర్వ స్పందన**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:**



కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల వేళ రాజకీయ వాతావరణం వేడెక్కింది. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాలు హోరెత్తుతున్నాయి. శుక్రవారం కార్పొరేషన్ పరిధిలోని 20, 57, 49, 10, 58. 59. 60 డివిజన్లలో నిర్వహించిన భారీ రోడ్ షోలు, బహిరంగ సభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.. కొత్తగూడెం అభివృద్ధిలో కమ్యూనిస్టు పార్టీ పాత్ర చిరస్మరణీయమని, బడుగు బలహీన వర్గాల గొంతుకగా సీపీఐ ఎల్లప్పుడూ నిలబడుతుందని స్పష్టం చేశారు. బస్తీల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యల నుంచి సంక్షేమ ఫలాల పంపిణీవరకు వరకు ప్రతి అంశంపై తాము పోరాడుతామని హామీ ఇచ్చారు. కార్పొరేషన్ పాలనలో పారదర్శకత ఉండాలంటే ఎర్రజెండా అభ్యర్థుల విజయం అనివార్యమని పేర్కొన్నారు. గడిచిన రెండేళ్లలో ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేశానని, ఆదర్శవంతమైన నియోజకవర్గంగా నిలబెట్టేందుకు ప్రభుత్వంతో పోరాడి నిధులు మంజూరు చేయిస్తున్నారు. ప్రత్యర్థి పార్టీల ప్రలోభాలకు లొంగకుండా, నిబద్ధత గల సిపిఐ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించడం ద్వారా అహంకారులకు తగినరీతిలో బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి అంటే కేవలం కాంట్రాక్టులు కాదని, సామాన్యుడి ముంగిటకు సంక్షేమ ఫలాలు చేరడం, కార్పొరేషన్ సమగ్రంగా అభివృద్ధి సాధించడమే నిజమైన విజయమని ఆయన ఉద్ఘాటించారు. కార్యక్రమాల్లో జిల్లా నాయకులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, భూక్యా దస్రు, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, ఎస్ కె ఫహీమ్, అభ్యర్థులు మూడ్ గణేష్, సహేరా మహమ్మద్, బోయిన విజయ్ కుమార్, మహమ్మద్ అబ్దుల్ సల్మా, కొచ్చెర్ల రాకేష్ కాంత్, ఇమ్రాన్ మహమ్మద్, బేత అనంతలక్ష్మి మ్మ, నాయకులు యూసుఫ్, తుమ్మ నర్సయ్య, పల్నాటి ప్రశాంత్, అస్మత్, జడల ప్రకాష్, అజీజ్, జక్కుల రాములు, కుమారి హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.





## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఎన్నికల్లో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**- ఓటర్లను ప్రలోభపెడితే కఠిన చర్యలు**

**- ఇల్లందు సీఐ సురేష్ హెచ్చరిక**

**- పట్టణంలో పోలీసుల భారీ ఫ్లాగ్ మార్చ్..**

**- ఆర్ అండ్ ఆర్ కాలనీలో అవగాహన సదస్సు**

**ఇల్లందు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:**



మున్సిపల్ ఎన్నికల వేళ పట్టణంలో రాజకీయం వేడెక్కుతుండగా, పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేశారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించడమే లక్ష్యమని ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్ స్పష్టం చేశారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన పోలీసుల హడావుడి, ఫ్లాగ్ మార్చ్‌తో ఎన్నికల వాతావరణం ఒక్కసారిగా సీరియస్‌గా మారింది.

**- బరిలో నిబంధనలే బాస్..**

ఎన్నికల నియమ నిబంధనల విషయంలో ఎవరైనా అతి చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని సీఐ గట్టిగా హెచ్చరించారు. పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ వరకు నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ ప్రలోభాలకు తావు లేదని రాజకీయ పార్టీలు ఓటర్లను ప్రభావితం చేసేందుకు మద్యం, డబ్బు వంటి ఆశలు చూపితే కఠిన చర్యలు తప్పన్నారు. ప్రతి ఓటరు ఎవరి ఒత్తిడికి లొంగకుండా, తమ స్వేచ్ఛా హక్కును వినియోగించుకోవాలి .

**- చట్టం కళ్లు కప్పలేరు:**

ఎన్నికల కోడ్ ఉల్లంఘించే వారిపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతారని నిబంధనలు అతిక్రమిస్తే కటకటాల వెనక్కి పంపడానికైనా వెనకాడం అన్నారు.

**- పోలీసుల కవాతుతో భరోసా..**

అంతకుముందు, పట్టణ వీధుల్లో పోలీసులు భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే శక్తులకు హెచ్చరికగా, సామాన్య ఓటర్లకు భరోసా కల్పించేలా ఈ కవాతు సాగింది. మొత్తానికి, మున్సిపల్ ఎన్నికల వేళ ఇల్లందు పోలీసులు ముందస్తుగానే రంగంలోకి దిగి "శాంతి మంత్రం" పఠిస్తూనే, ఉల్లంఘనదారులకు "లాఠీ రుచి" చూపిస్తామన్న సంకేతాలను పంపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సమ్మి రెడ్డి, హసీనా, నాగుల్ మీరా పోలీస్ సిబ్బంది భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




## బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవాలి

### ! ఎన్నికల కమీషనర్ నాగరాజు

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:*

రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా ఈనెల 11వ తేదీన అశ్వారావుపేటలో జరిగే మున్సిపల్ ఎన్నికల విధులలో పాల్గొనే



అధికారులు తమ బ్యాలెట్ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ డ్రిస్టిక్ ఎలక్ట్రోల్ ఆఫీసర్, మున్సిపల్ కమీషనర్ నాగరాజు సూచించారు. శుక్రవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో విధులలో పాల్గొనే అధికారులు ఈనెల 7,8 తేదీలలో బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. 8వ తేదీ సాయంత్రం 5గంటల వరకూ ఎన్నికల అధికారులు బ్యాలెట్ ఓట్ వినియోగి ంచుకోవడానికి అవకాశం ఉందని కావున విధుల్లో పాల్గొనే అధికారులు గమనించాలని పేర్కొన్నారు.

## దోమల బెడద అరికట్టాలంటూ వినతి

*దమ్మపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటలో దోమల బెడదను అరికట్టాలని కోరుతూ



భారతీయ జనతా పార్టీ నాయకులు పంచాయతీ అధికారులకు, ప్రజాప్రతి నిధులకు శుక్రవారం వినతిపత్రాలు అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ దమ్మపేటలో విపరీతంగా దోమలు పెరుగుతున్న క్రమంలో ప్రజలు రోగాల బారిన పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతీ వీధిలో దోమలు ముసురుతున్నాయని ఈ క్రమంలో మురుగు కాలువల్లో ఆయిల్ బాల్స్ వేయడంతో పాటు ఫాగింగ్ చేయాలని కోరారు. తక్షణమే దోమల నివారణ చర్యలు చేపట్టాలని బిజెపి నాయకులు కోరారు.

## పేటలో ప్రచారం చేసిన వద్దిరాజు రవిచంద్ర

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బిఆరఎస్ పార్టీ బలపర్చిన వార్డు కౌన్సిల్ అభ్యర్థుల గెలుపుకోసం రాజ్యసభ సభ్యులు



వద్దిరాజు రవిచంద్ర శుక్రవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. నియోజకవర్గ బిఆరఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుతో కలిసి 8,18,6,3,1 వార్డు!!లో గడప గడపకు ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, బిఆరఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఇదే క్రమంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిన వాటిని ప్రజలకు వివరించారు. ప్రజలు కాంగ్రెస్‌కు బుద్ధిచెప్పడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ అభ్యర్థిని కాసాని నాగ శేష పద్మ, వార్డు కౌన్సిల్ అభ్యర్థులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టైమ్ స్కేల్ ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి

*అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:*

వ్యవసాయ కళాశాలలో పనిచేస్తున్న టైం స్కేల్ ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని యూనివర్సిటీ నాన్ టీచింగ్ సిబ్బందికి రూ.26 వేలు కనీస వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్



కోరారు. శుక్రవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ప్రభుత్వ వైద్యశాల, హెచ్ ఆర్ ఎస్, కెమి లైయిడ్ వ్యవసాయ కళాశాలలో జరిగిన సమావేశంలో అర్జున్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక సంఘాలు కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని కార్మికులని పారిశ్రామిక వేత్తలకు బలిపెట్టేందుకే లేబర్ కోడ్ లు తీసుకువచ్చిందని అన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న లేబర్ కోడ్స్ రద్దయ్యే వరకు కార్మికులంతా ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో వైద్యాధికారి కి హాస్పిటల్ శానిటేషన్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీల్లో గీతాంజలి స్కూల్ విద్యార్థుల ప్రతిభ

*దమ్మపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సిఎం కప్ క్రీడా పోటీలు వాలీబాల్ విభాగంలో దమ్మపేట గీతాంజలి స్కూల్ విద్యా



ర్థులు ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కాబడ్డారు. నియోజకవర్గం స్థాయిలో ప్రథమంగా నిలిచిన జట్టులో గీతాంజలి విద్యార్థులు కె వీరశంకర్, కె జస్వంత్ అనే విద్యార్థులు ఆడగా నియోజకవర్గ స్థాయిలో వాలీబాల్ టీంలో ఆడిన ఈ ఇద్దరు విద్యార్థులను జిల్లా స్థాయికి కూడా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను వారిని ట్రైన్ చేసిన గీతాంజలి స్కూల్ పి ఈ టి నాగబాబును పాఠశాల ప్రిన్సిపాల్ మేడిది వెంకటరత్నం అభినందించారు




## ప్రజాస్వామ్య శక్తులను గెలిపించండి ఎమ్మెల్యే జారె

*అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:*





అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రజల కోసం పనిచేసే ప్రజాస్వామ్య శక్తులను గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం 21వ వార్డు నుంచి సీపీఎం పార్టీ అభ్యర్థి తగరం నిర్మల, అలాగే 12వ వార్డు నుంచి సీపీఎం పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి అట్టం రమ్యల గెలుపుకోసం ఎమ్మెల్యే జారె ఆయా వార్డుల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ విపక్షాల మాయమాటల రాజకీయాలు కాదు పని చేసే నాయకత్వం కావాలంటే ఈ ఎన్నికల్లో ప్రజాస్వామ్య శక్తులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉంద న్నారు. కాంగ్రెస్ సిపిఎం పార్టీల నుంచి పోటీ చేస్తున్న తగరం నిర్మల, అట్టం రమ్యలను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు పిలుపుని చ్చారు. ఈ ప్రచారంలో సిపిఎం నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

### తాను కూడా అభివృద్ధికి సహకరిస్తా ఎంపిడిఓ శ్రీధర్ రాజు

*తల్లాడ, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలలకు ధీటుగా గ్రామస్థులు అందిస్తున్న చేయూత పలువురికి స్ఫూర్తిదాయకమని ఎంపిడిఓ శ్రీధర్ రాజు కొనియాడారు. శుక్రవారం మండల పరిధిలోని మల్లవరం ప్రాథమిక పాఠశాలలో పలువురు పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్, రిఫ్రిజిరేటర్, ట్రై, బెల్టులు పాఠశాల అభివృద్ధికి నిధులు సమకూర్చడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు దాతలు ఇచ్చిన వాటిని వారి చేతనే ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం పి. హరిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు గ్రామస్థులు అందిస్తున్న సహకారం వెలకట్టలేనిదని, తాను కూడా తన పరిధిలో సహకరించడంతో పాటు పదవీ విరమణ పొందినా కూడా తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు సమకూర్చడం అభినందనీయం అని, ఉపాధ్యాయులు కూడా తాము చదివిన చదువును విద్యార్థులకు పంచి, వారిని ప్రయోజకులను చేసినప్పుడే ప్రయోజనం ఉంటుందనే విషయాన్ని గ్రహించాలని ఎంపిడిఓ కోరారు. ఈ సందర్భంగా దాతలైన సర్పంచ్ కటికి కిరణ్‌కుమార్, కటికి వెంకయ్య నాయుడు, కటికి శ్రీనివాసరావు, గుడిపల్లి భిక్షం, కృష్ణయ్య, ఐనాల రామలింగేశ్వరరావు, కర్నాటి లక్ష్మారెడ్డి, మేడి అప్పారావు, దారావతు రాములు, కృష్ణయ్య, షేక్ యాకుబ్, జానిమియా, లాల్, షేక్ హుస్సేన్‌లను అభినందించారు. కార్యక్రమంలో ఎంపిఓ ఏనుగు సురేష్‌బాబు, ఎంఈఓ ఎన్.దామోదర ప్రసాద్, తల్లాడ ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, మాజీ ఉప సర్పంచ్‌లు ఎర్రి నరసింహారావు, అయినాల రామలింగేశ్వరరావు, గాదె నరసింహారావు, ఏఈ మేడి అప్పారావు, పిఆర్‌టియూ కార్యదర్శి అద్దంకి గోపాలకృష్ణ, తల్లాడ హెచ్ఎం పి. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు వెంకటేశ్వరరెడ్డి, అనిల్ పాల్గొన్నారు.



# ఓటు అడిగే హక్కు కాంగ్రెస్ పార్టీకే ఉంది...

**ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి**

**వైరా మున్సిపాలిటీని అభివృద్ధి చేసే బాధ్యత నాది**

**మాయ మాటలు నమ్మి మోసపోకండి**

*వైరా టౌన్ ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షి స్తూ వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్,జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, మాజీ జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్, రాష్ట్ర మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ తదితర ముఖ్య నాయకులతో కలిసి వైరా మున్సిపాలిటీ పరిధిలోని1.వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మోర్ శ్రీకాంత్,2వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థని బత్తుల గీత,20వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఉంద్రు వరలక్షి ్మ, 15వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని రాంపూడి రాజ్యలక్షి ్మ,16వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాచబంటి బలరామయ్య.విజయాన్ని కాంక్షి స్తూ వార్డులలో ఇంటింటికి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు జననీరాజనాలు పలకడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు నల్లేరు మీద నడకేనని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ స్పష్టం చేశారు. ప్రచారంలో భారీ స్థాయిలో మహిళ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అనుచరులతో భారీ ర్యాలీ నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీ టిఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లపాటు ప్రజా సమస్యలను విస్మరించి ఫామ్ హౌస్ కే పరిమితమైన ముఖ్యమంత్రి కెసిఆర్ ను ప్రజలు తగిన బుద్ధి చెప్పి గద్దె దించారని ప్రజలు కోరుకున్న ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతుందని ఇందిరమ్మ ఇల్లు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఉచిత విద్యుత్తు వంటి పథకాలను అమలు చేస్తూ ఆర్థిక భారం ఎక్కువైనా కానీ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ వస్తుందని వైరా మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని ఎవరు ఆపలేరని ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు అండదండలు ఎల్లవేళలా ఉంటాయని . ప్రతిపక్ష పార్టీల ప్రచారాలలో స్పందినే కరువైందని ప్రజలు వారిని ఛీదరించుకుంటున్నారని ఇలాంటి ప్రజా ప్రభుత్వం పై కొందరు అవాకులు చవాకులు పేలుతున్నారని. కేవలం రెండు సంవత్సరాల వ్యవధిలోనే వైరా నియోజకవర్గ అభివృద్ధి కోసం వందల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి వైరా నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని. 200 కోట్ల రూపాయల ఖర్చుతో గోదావరి జలాలను వైరా రిజర్వాయర్కు తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలోనే వైరా రింగ్ రోడ్డు సెంటర్లో రోడ్డు పక్కన చిరు వ్యాపారుల పొట్టలు కొట్టి షాపులను కూల్చిన పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని షాపులు కూలగొట్టి వైరా రింగ్ రోడ్డు సెంటర్ ను అధ్వానంగా మార్చిన పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని ఏ ముఖం పెట్టుకుని మున్సిపల్ ఎన్నికలలో ఓట్లు అడుగుతున్నారని ఆయన ప్రశ్నించారు. వైరా మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులలో సిసి రోడ్లు సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేయించారని. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చేసినట్టు ఆధారాలు చూపిస్తే ముక్కు నేలకు రాస్తానని ఆయన బహిరంగ సవాల్ విసిరారు. మున్సిపాలిటీ అభివృద్ధి చేయాలన్న పేద బడుగు బలహీనవర్గాలను అభివృద్ధి చేయాలన్నది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అటువంటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే రామదాసు నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్.జిల్లా పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, మాజీ జిల్లా పార్టీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్.పట్టణ అధ్యక్షుడు సీతారాములు, మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు గరిడేపల్లి కిషోర్. పమ్మి అశోక్. డాక్టర్ ఉంద్రు శ్యాంబాబు,పల్లపు కొండలు.బత్తుల శ్రీను,వీరంశెట్టి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు నమ్మొద్దు

**కెసిఆర్ హయాంలోనే మున్సిపాలిటీ..**

**మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు**

*వైరా టౌన్ ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త)*

కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు నమ్మి ఓటెద్దని మాజీ ఎంపీ మాజీ పార్లమెంటరీ నేత నామ నాగేశ్వరరావు అన్నారు. వైరా ఎన్నికల్లో భాగంగా శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలో ఐదు ఆరు 12 వార్డుల్లో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం స్థానిక గాంధీ చౌక్ లో జరిగిన రోడ్ షోలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 25 నెలల్లో రాష్ట్రంలో ఒక్క మునిసిపాలిటీని అభివృద్ధి చేయలేదని అదేవిధంగా గ్రామపంచాయతీలో కూడా అదే పరిస్థితి నెలకొందని కేసిఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప ప్రస్తుతం ఏమి జరగలేదని అన్నారు. వైరా మున్సిపాలిటీ అభివృద్ధి జరగాలంటే సిపిఐ సిపిఎం బలపరిచిన ఉమ్మడి అభ్యర్థి కట్ట స్వరూపరాణి ని గెలిపించాలని కోరారు. వైరా మున్సిపాలిటీ పై ఎర్ర గులాబీ జెండా ఎగరాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యురాలు చంద్రావతి, లకావతగిరి బాబు, మంజుల మదన్ లాల్, సిపిఐ జిల్లా కార్యదర్శి భాగం హేమంతరావు, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కమిటీ సభ్యులు బొంతు రాంబాబు, వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎర్రబాబు తదితరులు పాల్గొన్నారు.






## 15 వార్డు లో మాత్రమే సిపిఐ పోటీ చేస్తుంది

**మిగతా వార్డులలో బిఆర్ఎస్ సీపీఎం అభ్యర్థులను గెలిపించండి**

**బిఆర్ఎస్, సిపిఎం ,సిపిఐ కూటమి ఏర్పాటు సరికొత్త నాందీ కి పూనాది**

**సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు**

*వైరా టౌన్ ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త)*

వైరా మండల కేంద్రంలో ఒక రాజకీయ చైతన్యవంతమైన ప్రజలు ఉన్నారు అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగా మేమంతా అన్నారు. శుక్రవారం వైరా మున్సిపాలిటీలో మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, సిపిఎం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్ తో కలిసి 6 వార్డు సిపిఎం



కౌన్సిలర్ అభ్యర్థిని మాదినేని రజిని ,5 వార్డు లో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి కట్టా స్వరూపరాణి ని,12 వార్డులో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి మాదినేని సునీత ను గెలిపించాలని భాగం హేమంతరావు అన్నారు, ఈ సందర్భంగా వైరా గాంధీ చౌక్ లో జరిగిన కుదలి సభలో భాగం హేమంతరావు మాట్లాడుతూ. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ సిపిఐ సిపిఎం ఒక రాజకీయ వరవడికి నాంది పలికాయని ఆయన అన్నారు. వైరా మున్సిపాలిటీలో 15వ వార్డులో మాత్రమే సిపిఐ పోటీ చేస్తుంది మిగతా 19 వార్డులలో బిఆర్ఎస్ సీపీఎం అభ్యర్థులు పోటీలో ఉన్నారు, సిపిఎం పార్టీ సుత్తి కొడవలి గుర్తుకు, బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని హేమంతరావు తెలిపారు. మున్సిపాలిటీలోని సిపిఐ శ్రేణులు అందరూ 15వ వార్డులో కంకి కొడవలి గుర్తుకి, మిగతా అన్ని వార్డులలో బిఆర్ఎస్ కారు గుర్తుకి ,సిపిఎం సుత్తి కొండవాలి నక్షత్రం గుర్తుకి ఓటు వేయాలి అని కోరారు.వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చే తీర్పు రాబోయే రోజుల్లో రాజకీయాల్లో సరికొత్త మార్పు తీసుకురాబోతుంది.వైరా ప్రాంతం అంటే స్వర్గీయ అమరజీవి బోడెపుడి వెంకటేశ్వరరావు లాంటి మహానుభావులు గుర్తొస్తారు. అలాంటి మహానుభావుల ఆశయాలను మనం బతికించుకోవాలి అంటే వైరా మున్సిపాలిటీ చైర్పర్సన్ అభ్యర్థిగా కట్టా స్వరూప రాణి ని ఎన్నుకునేందుకు ప్రతి ఒక్కరూ కూటమి కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా అందరూ సమన్వయంతో ముందుకు పోయి కూటమిని విజయ బాటలో నడిపించాలని భాగం హేమంతరావు కోరారు.

## ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.

**ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శన.**

**ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.**

**ధనాలకోట రామారావు..**

**మరియు డిప్యూటీ డీఎంహెచ్ ఓ డాక్టర్ ప్రదీప్ బాబు.**

*ఏన్కూరు,ఫిబ్రవరి 06, ప్రభాత వార్త :*

ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఖమ్మం జి ల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.ధనాలకోట రామారావు వైద్యులతో అ న్నారు.మండల కేంద్రమైన ఏనుకూరులోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మును జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు..డిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ ప్రదీప్ బాబు సందర్శించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుప త్రిలో రికార్డులను పరిశీలించారు.వైద్యం తీసుకుంటున్న రోగులతో మాట్లాడు తూ వైద్య సేవలపై ఆరా తీశారు.ప్రజలకు అందుతున్న వైద్య సేవలను..రికా ర్డులను పరిశీలించి..రోజు ఎంతమందికి ఓపి చూస్తున్నారని..ప్రభుత్వం అమ లు చేస్తున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిపై సమీక్షి ంచారు.ఈ సంద ర్భంగా ఆసుపత్రికి వచ్చే రోగులకు అందిస్తున్న చికిత్స విధానము. .డాక్టరు..సి బ్బంది హాజరు..మందుల అందుబాటు..రోగుల నమోదు విధానం వంటి అం శాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు.డెలివరీకి సంబంధించిన అన్ని రికార్డులు..హాస్పటల్ సిబ్బంది హాజరు రికార్డులను పరిశీలించారు.ఆరోగ్యకేం ద్రంలో ఫార్మసీని ప్రత్యేకంగా పరిశీలించి..ఏ మందులు అందుబాటులో ఉన్నా యో..ఏవి కొరత ఉన్నాయో..రికార్డులు సక్రమంగా నిర్వహిస్తున్నారో స్వయం గా పరిశీలించారు.ఎంత మంది వైద్య సిబ్బంది ఉన్నారు..సమయపాలన పా టిస్తున్నారా..అని ఆరా తీశారు.ల్యాబ్ రికార్డులను పరిశీలించిన అధికారులు రోగులకు అవసరమైన అన్ని రకాల పరీక్షలు సమయానికి నిర్వహించి నివేది కలను త్వరతిగతిన అందించేలా చర్యలు తీసుకోవాలని వారు ఆదేశించా రు.రోగులకు నాణ్యమైన వైద్యం అందించడం..వైద్య సిబ్బంది ప్రధాన బాధ్య త అని వారు స్పష్టం చేశారు.ఆసుపత్రి పరిసరాలను పరిశీలించిన అనంత రం పరిశుభ్రంగా ఉంచాలని వారు సూచించారు.అనంతరం మండల ప్రజా ప రిషత్ అభివృద్ధి అధికారి పల్లి భాగ్యశ్రీ..ఎంపీ ఓ జీవీఎస్ నారాయణను వా రు కలిసి మండలంలో అమలు చేస్తున్న పారిశుధ్య కార్యక్రమాలపై వివరాల ను అడిగి తెలుసుకున్నారు.గ్రామాలలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని.. దోమల నివారణ చర్యలు తీసుకోవాలని..డ్రైనేజీ వ్యవస్థల నిర్వహణను క్ర మం తప్పకుండా చర్యలు చేపట్టాలని వారు సూచించారు.మండల కేంద్రంలో ప్రధాని రోడ్డు పక్కన ఉన్న డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం కావడముతో ప్ర జలకు ఇబ్బందులు కలుగుతున్న విషయాన్ని అధికారుల దృష్టికి రావడంతో వెంటనే శుభ్రపరిచే విధంగా చర్యలు చేపట్టాలని..డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచాలని వారు ఎంపీడీవో భాగ్యశ్రీ కి సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభు త్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భూక్యా రాములు, పిడిఎం పిఓ డాక్టర్ సాయి లాస్య, ల్యాబ్ టెక్నీషియన్ ఉప్పెర్ల వెంకటరమణ,హెల్త్ ఎడ్యుకేటర్ వేణుగోపాల్,పి హెచ్ ఎన్ పుణ్యవతి, ఏన్కూరు గ్రామ పంచా యతీ కార్యదర్శి ధారావత్ కృష్ణ,ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ పార్థసారథి రెడ్డినీ ఆహ్వానించిన అర్చకులు..

**- వార్షిక బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రం అందజేత..**

**సత్తుపల్లి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:**
సత్తుపల్లి లోని ద్వారకాపురి ఏడో లైన్ లో వేంచేసియున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 21వ తేదీ శనివారం నుండి 26వ తేదీ గురువారం వరకు నిర్వహించ తలపెట్టినట్లు ఆలయకమిటీ తెలిపింది. ఈ సందర్భంగా దేవాలయ విగ్రహ దాతలు ధర్మకర్తలు రాజ్యసభ సభ్యులు, డాక్టర్ బండి పార్థసారథ రెడ్డిని కందుకూరు గ్రామంలోని ఆయన స్వగృహానికి శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు కలిసి బ్రహ్మోత్సవాల కరపత్రం ఇచ్చి ఆహ్వానించడమైనది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ద్రోణంరాజు మల్లికార్జున శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్ ఉదయ్ కుమార్ ఆచార్యులు గాదె నాగు, తోట కిరణ్ వెనిగళ్ల మహేష్, రాగాల రమేష్ రెడ్డి పాల్గొన్నారు.



# సత్తుపల్లిలో ఊపందుకున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారం...

**- పోటా పోటీగా ప్రచారం నిర్వహించిన, ఐడిసి చైర్మన్, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు...**

**సత్తుపల్లి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :**



సత్తుపల్లి నియోజకవర్గంలో సత్తుపల్లి కల్లూరు మున్సిపాలిటీలకు ఈనెల 11వ తేదీన ఎన్నికలు నిర్వహించనుండటంతో ప్రచార గడువు కేవలం రెండు రోజులు ఉండటంతో ప్రధాన రాజకీయ పార్టీలుగా చెందిన వారు నేతలు మున్సిపాలిటీలోని వీధుల్లో తమ అభ్యర్థులు గెలుపు కోసం శుక్రవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. పై రెండు నియోజకవర్గాల్లో ప్రతి వార్డులో త్రిముఖ పోటీ ఉన్నప్పటికీ ప్రధానంగా అధికార కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మధ్య నువ్వా నేనా అన్నట్టుగా పోటి తీవ్రంగా జరుగుతుంది. సత్తుపల్లిమున్సిపల్ చైర్మన్ గిరి జనరల్ మహిళకు రిజర్వుకాగా, కల్లూరు చైర్మన్ పీఠం ఎస్టి లా కు కేటాయించారు. ఎన్నికల పోలింగ్ తేదీ దగ్గరపడటంతో ప్రచార గడువు 9వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు ముగుస్తుండటంతో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను మెజారిటీ ఓట్లతో గెలిపించాలని తపనతో రాష్ట్ర ఐడిసి చైర్మన్ మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి మువ్వ విజయ్ బాబు, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, లు శుక్రవారం మున్సిపాలిటీలోని ఒకటే, రెండు, మూడు, ఆరు, వార్డుల్లో రంగంలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులు మట్ట ప్రసాదు, నాయుడు రాధిక, బొంతు సుమలత, తోట సుజలా రాణి, తదితరుల




గెలుపు కోసం ఆయా వార్డుల్లో ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటర్లను హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అలాగే కెసిఆర్ ప్రభుత్వంలో మున్సిపాలిటీలో గత పదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తూ ఓటర్లను కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జి డిసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం లు రెండో వార్డు మూడో వార్డు ఆరో వార్డు 15వ వార్డులలో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థులు వీరపనేని రాధికా బాబి, కూసంపుడి మాధురి, చిన్నంశెట్టి రాజ్యలక్ష్మి ్మ, అక్షి ంతల వెంకట్రామయ్య ల గెలుపు కోసం ఆయా వార్డులలో తమ పాలనలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తుపై ఓట్లు వేయాలని వారు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వల్లభనేని పవన్, ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# రేజోనెన్స్ శ్రీనివాస నగర్‌లో టెన్త్ విద్యార్థుల వీడ్కోలు వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:**



ఖమ్మం పట్టణం రేజోనెన్స్ శ్రీనివాస నగర్ లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ , డైరెక్టర్ కె. నీలిమ హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. పరీక్షల సమయంలో భయం వీడి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలు బంద్ : పోలీస్ కమిషనర్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:** ఈ నెల 11 తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని ఆయా మున్సిపాలిటీ ప్రాంతాలలో మద్యం విక్రయాలను నిలిపివేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఫిబ్రవరి 11న జరిగే ఎన్నికలకు ఫిబ్రవరి 9 వ తేదీన సాయంత్రం 5:00 గంటల నుండి ఫిబ్రవరి 11 న ఎన్నికలు ముగిసే వరకు మద్యం విక్రయాలను నిలిపివేయాలని ఆదేశించారు. అదేవిదంగా ఫిబ్రవరి 13 న జరిగే ఓట్ల లెక్కింపు సందర్భంగా ఉదయం 8:00 గంటల నుండి ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యేవరకు ఖమ్మం జిల్లా పరిధిలోని ఏదులాపురం, మధిర, వైరా, సత్తుపల్లి, కల్లూరు మునిసిపాలిటీ కౌంటింగ్ సెంటర్ పరిధిలో వైన్ షాపులు, బార్లు, మద్యం సరఫరా చేసే రెస్టారెంట్లు, మూసివేయాలని ఆదేశించారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా ముందస్తు చర్యలలో భాగంగా మూసివేయాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా సహకరించాలని కోరారు.

# అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- ఈ నెల 9 నుండి ఆన్లైన్ లో దరఖాస్తులు సమర్పించాలి**

ఖమ్మం, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త : సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026-28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రెడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఫిబ్రవరి 28తో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను జిల్లా పౌరసంబంధాల అధికారి నకు సమర్పించాలన్నారు. యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలలో ఆన్ లైన్ దరఖాస్తులను ఫిబ్రవరి 9 నుండి సమర్పించాలని, అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




# సత్తుపల్లి ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ వెంకటేశ్వర్లు మృతి...

**- సంతాపం తెలిపిన ఎమ్మెల్యే, వైద్యులు...**

**సత్తుపల్లి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:**



సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ కే వెంకటేశ్వర్లు శుక్రవారం మృతిచెందారు. గత కొన్ని ఏళ్ల నుంచి కిడ్నీ సమస్యతో బాధపడుతున్న ఆయన డయాలసిస్ చేయించుకుంటూ విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఉదయం డాక్టర్ వెంకటేశ్వర్లు తీవ్ర అస్వస్థతకు గురవటంతో కుటుంబ సభ్యులు వైద్యులు సహాయంతో ప్రభుత్వ ఆస్పటల్కు తీసుకెళ్లి డయాలసిస్ విభాగంలోసిపిఆర్ సేవలందిస్తుండగా డాక్టర్ వెంకటేశ్వర్లు మృతి చెందారు. గిరిజన కుటుంబంలో పుట్టి వైద్య వృత్తిలో పాతిక సంవత్సరాలు పాటు డాక్టర్ నుంచి అంచలంచెలుగా ఎదిగి రాష్ట్రస్థాయిలో జాయిన్ డైరెక్టర్గా విధులు నిర్వహించి కిందిస్థాయి నుంచి పై స్థాయి ఉన్నతాధికారుల వరకు మంచి వైద్యుడిగా గుర్తింపు పొందిన డాక్టర్ వెంకటేశ్వర్లు ఆకస్మికంగా మృతి చెందటం తోటి ఉద్యోగులు, ఆయన సన్నిహితులు సైతం నమ్మలేకపోతున్నారు. డాక్టర్ కుటుంబం అంతా వైద్య వృత్తిలోలోనే ఉన్నారు. ఆయన సతీమణి డాక్టర్ విజయలక్ష్మి ఇదే హాస్పటల్లో ప్రభుత్వ వైద్యురాలు కాగా, కుమారుడు ఇదే హాస్పిటల్లో ప్రభుత్వ వైద్యులుగా విధులు నిర్వహిస్తున్నారు, కుమార్తె ఎంబిబిఎస్ పూర్తి చేసి పిజికి అర్హత సాధించారు.

**- ఎమ్మెల్యే పలువురు వైద్యులు సంతాపం....**



ప్రభుత్వఏరియా హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ కే వెంకటేశ్వర్లు శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందిన వార్త తెలియగానే ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దాయానంద్ విజయకుమార్లు ఆయన స్వగృహానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. గిరిజన కుటుంబంలో పుట్టి వైద్య వృత్తిలో డాక్టర్గా ఎన్నో సంవత్సరాలు పాటు ప్రజలకు సేవలు అందిస్తూ అన్ని వర్గాల ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్న డాక్టర్ వెంకటేశ్వర్లు మృతి ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటు అని, ఆయన కుటుంబానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు దంపతులు సానుభూతిని వ్యక్తం చేశారు. ఏరియా హాస్పిటల్ సూపరిండెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు ఆకస్మికంగా మృతి చెందటం పట్ల, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎం ప్రదీప్ బాబు, తోటి వైద్యులు, డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ సాత్విక్, డాక్టర్ ఖాసీం, డాక్టర్ విజయలక్ష్మి ్మ, డాక్టర్ అవినాష్, డాక్టర్ సిహెచ్ కిరణ్, తదితరులతో పాటు హాస్పటల్ సిబ్బంది పలువురు ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేసిన వారిలో ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

### ఆచార్లగూడెం గ్రామ సర్పంచ్ కొలికపొంగు ఉప్పలమ్మ వెల్లడి

నేలకొండపల్లి, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త):
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య, వైద్య సేవల పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆచార్లగూడెం గ్రామ సర్పంచ్



కొలికపొంగు ఉప్పలమ్మ వెల్లడించారు. శుక్రవారం ఆచార్లగూడెం గ్రామం నందు విలేజ్ హెల్త్, న్యూట్రిషన్ కమిటీ (వి.హెచ్.ఎన్.సి) సమావేశం గ్రామ సర్పంచ్ కొలికపొంగు ఉప్పలమ్మ అధ్యక్షతన జరిగింది. గ్రామ ప్రజలకు వైద్య సిబ్బంది సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు, ట్యాబ్లెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొలికపొంగు ఉప్పలమ్మ మాట్లాడుతూగ్రామ ప్రజలు ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, ఏఎన్ఎం, ఆశా వర్కర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బోదులబండ సొసైటీ వద్ద రైతులు ఆందోళన, ఉద్రిక్త నిలిచిన యూరియా పంపిణీ

### యాప్ తో సంబంధం లేకుండా యూరియా పంపిణీ చేయాలంటూ రైతులు డిమాండ్

నేలకొండపల్లి, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త):
యూరియా కోసం ఇంకా ఎంత కాలం ఇబ్బందులు పడాలి, మా గ్రామం, మా సొసైటీ నుంచి యూరియా ను ఇతర ప్రాంతాలకు చెందిన రైతులు తీసుకెళ్లటం ఎంత వరకు సబబు అని, మా సొసైటీ యూరియా మాకే ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తూ శుక్రవారం బోదులబండ పీఏసీఎస్ సొసైటీ కార్యాలయం ముందు నిరసన ఆందోళన వ్యక్తం చేశారు.




బోదులబండ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వద్ద ఆ సంఘం సిబ్బంది యూరియా పంపిణీకి చర్యలు చేపట్టారు. మొత్తం 440 యూరియా సంచులు సొసైటీ లో నిల్వ ఉన్నాయి. వీటిని యాప్ లో నమోదు చేసుకున్న వివిధ .ప్రాంతాలకు చెందిన వారికి యూరియా ఇస్తుండటంతో స్థానిక రైతులు తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. మా సొసైటీ కి చెందిన రైతులమైన తమకే యూరియా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పంపిణీ కార్యక్రమాన్ని అడ్డుకున్నారు.దీంతో సొసైటీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. రైతులు ఆందోళన చేస్తుండటంతో చేసేది లేక సొసైటీ సీఈవో జగదీష్ యూరియా పంపిణీ కార్యక్రమం ను నిలిపివేశారు. సొసైటీ వద్ద కు పెద్ద ఎత్తున రైతులు చేరుకున్నారు. ఆందోళన తీవ్ర స్థాయి కి చేరుతుండటంతో సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలం కు చేరుకున్నారు. సొసైటీ అధికారులు యూరియా పంపిణీ ని నిలిపివేయటంతో రైతులతో చర్చించి ఆందోళన విరమించేలా చేశారు.

## అభివృద్ధి లక్ష్యంగా ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ వార్డు సభ్యుడిపై అసత్య ప్రచారాలు...

### స్థానిక నాయకుడి అన్నదండలతో వార్డు సభ్యులపై బూతులతో రెచ్చిపోయిన గ్రామపంచాయతీ వర్కర్..

### ప్రాణహాని ఉందంటూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన కొండ ఉపేందర్.!

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 06(ప్రభాత వార్త)
తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ గంట రాజుకుమార్ అసత్య ఆరోపణలు చేస్తూ బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతున్నాడని11వ వార్డు సభ్యుడు కొండ ఉపేందర్ శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా వివిధ అంశాలపై నిర్వహించిన గ్రామ పాలకవర్గ సమావేశంలో పంచాయతీ వర్కర్లు సమయపాలన పాటిస్తూ విధులకు హాజరుకావాలని, అందరూ సమానంగా పనిచేయాలని గ్రామ సెక్రటరీ, సర్పంచ్, వార్డు సభ్యుల సమక్షంలో నిర్ణయాలు తీసుకున్న నేపథ్యంలో ఈ వివాదం ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ నిర్ణయాలు నచ్చకపోవడంతో గంట రాజుకుమార్ అనే పంచాయతీ కార్మికుడు వార్డు సభ్యుడైన కొండ ఉపేందర్‌పై తన భార్యతో అక్రమ సంబంధం ఉందంటూ అసత్య ఆరోపణలు చేస్తూ గ్రామంలో ప్రచారం చేస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. సమావేశం ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో బండికి అడ్డుగా నిలబడి దుర్భాషలతో దూషిస్తూ ప్రజలముందు తన పరువు తీసే ప్రయత్నం చేశాడని తెలిపారు. ఇతర పంచాయతీ వర్కర్లు డ్యూటీ డ్రెస్‌తో విధులు నిర్వహిస్తుంటే గంట రాజుకుమార్ మాత్రం నేను గ్రామ కరోబరిని అంటూ వర్కర్లపై పెత్తనం చెలాయిస్తూ అధికారిలా వ్యవహరిస్తున్నాడని, దీనిని ప్రశ్నించినందుకే తనను లక్ష్యంగా చేసుకుని బెదిరింపులకు పాల్పడుతున్నాడని పేర్కొన్నారు. రాజ్ కుమార్ అనే వ్యక్తి తన భార్యతో అక్రమ సంబంధం అని అసత్య ఆరోపణలు చేస్తుండటంతో కుల పెద్దల దృష్టికి తీసుకెళ్లినా పెద్దమనుషుల సమక్షంలో చర్చకు రావడానికి కోరగా గంట రాజుకుమార్ నిరాకరించాడని, అంతేకాక కొండ ఉపేందర్‌ను ఎలాగైనా హత్య చేయుటకు కార్యచరణ చేపడుతున్నానని అతనిని ఎలాగైనా చంపేస్తానని బెదిరిస్తున్నాడని కొండ ఉపేందర్ ఫిర్యాదులో తెలిపారు. గంట రాజుకుమార్ వల్ల నాకు ప్రాణహాని ఉందని, ఈ అంశంపై పూర్తి స్థాయి విచారణ జరిపి న్యాయం చేయాలని కొండ ఉపేందర్ పోలీసులను కోరారు. తక్షణమే విచారణ చేపట్టి అతడిని గ్రామపంచాయతీ వర్కర్ విధుల నుంచి తొలగించాలని అధికారులు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ప్రజాప్రతినిధుల భద్రతకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ పాలకవర్గ సమావేశంలో ప్రజలచే ఎన్నుకోబడిన ఒక ప్రజాప్రతినిధిని ఒక మల్టీపర్పస్ వర్కర్ వేధించడం, బ్లాక్‌మెయిల్ చేయడం, ప్రజాప్రతినిధులను దూషించడం ఎంతవరకు సమంజసమని గ్రామంలోని యువతరం, పెద్దలు సందిగ్ధంలో పడ్డారు. ఇటువంటి ఘటనలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొంటూ, ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని ప్రజాప్రతినిధులకు న్యాయం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.






## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.

ఏన్కూరు,ఫిబ్రవరి 06, (ప్రభాతవార్త :
కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఫిబ్రవరి 12వ తేదీన జాతీయ కా ర్మిక సంఘాల పిలుపులో భాగంగా జరిగే..దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను జ యప్రదం చేయాలని కోరుతూ.. మండల కేంద్రమైన ఏనుకూరులోని వ్యవసా య మిర్చి మార్కెట్ యార్డ్ నందు సమ్మె ప్రచారం



నిర్వహించారు.ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి ట్రేడ్ యూనియన్ సెంట్రల్ ఆఫ్ ఇండియా(టీ.యు.సీ.ఐ) ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి డి.శ్రీనివాసరావు.. జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా పాల్గొని మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా విభజించిందని..ఈ నాలుగు లే బర్ కోడులు ఏప్రిల్ ఒకటి నుండి అమలు కాబోతున్నాయని..నాలుగు లేబర్ కోడులు వల్ల కార్మికులకు నష్టదాయకంగా ఉన్నాయని.. వెంటనే నాలుగు లే బర్ కోడులను రద్దు చేయాలని..రైతులకు వ్యతిరేకంగా ఉన్న రైతు చట్టాలను రద్దు చేయాలని..రైతుకు మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం చ ట్టాన్ని పునరుద్ధరించాలని..ఫిబ్రవరి 12వ తేదీన జరిగే దేశ వ్యాప్త సమ్మెకు సంఘటిత..అసంఘటిత కార్మికులు..రైతు కూలీలు.. పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఏన్కూర్ మిర్చి మార్కెట్ కార్మికులు పాపారావు, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు,రామకృష్ణ త దితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేసిన ఏసీఎంవో

కామేపల్లి, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త :
ఖమ్మం ఐటిడిఏ ఏసిఎంఒ లకావత్ రాములు కామేపల్లి మండల పరిధిలోని టేకుల తండా,గోవిందాల గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలను శుక్రవారం ఆకస్మి కంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను పరిశీలించారు. విద్యార్థిని విద్యార్థుల తెలుగు,ఆంగ్లము, గణితము లలో వారి సామర్థ్యాలను పరిశీ లించారు.గణితం లో లెక్కలు,తెలుగు వాక్యములు,ఆంగ్లము పదములను బోర్డులపై రాయించి చదివించి సంతృప్తిని వ్యక్తం చేశారు.విద్యార్థులతో కలసి మధ్యా హ్న భోజనము చేశారు. పలు సలహాలు సూచనలు కూడా చేశారు.ఈ తనిఖీ



కార్యక్రమంలో వారి వెంట ఎస్ సి ఆర్ పి బి.బాల,పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.వీరన్న,మాలోత్ రాజా నాయక్,సపావత్ కిషన్,సరస్వతి,కేవల్ బాబు తదిత రులు పాల్గొన్నారు.

## మేము ఎలా పంటలు సాగు చేయాలి, బతకాలా, చావాలా అంటూ అప్పల నరసింహపురం రైతుల ఆందోళన

### మిర్చి పంటలను పరిశీలించిన పోల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ రవీందర్

నేలకొండపల్లి, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త:
దుమ్ము, దూళి,పొగ తో పంటలతో పాటు తాము అనారోగ్యం పాలవుతున్నామని, బతకాలా, చావాలాచెప్పండి సారూ, మా గోడు మీరు పట్టించుకోరా, మేము పంటలు వదులుకోవాలా, ప్రాణాలను వదిలేయాలా మీరే చెప్పండి అంటూ అప్పలనరసింహపురం బాధిత రైతులు పోల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారుల వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అప్పలనరసింహపురం గ్రామం వద్ద ఉన్న స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ వలన తమ పంటలతో పాటు ప్రాణాలకు నష్టం జరుగుతుందని ఆ గ్రామ బాధిత రైతులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఈఈ బి. రవీందర్, ఏఈ అజయ్ లు శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మిర్చి తోటలను కలియతిరిగి పంట నష్టం పరిశీలించారు. తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు డిమాండ్ చేశారు. రైతుల వద్ద నుంచి వివరాలు సేకరించిన ఈఈ రవీందర్ మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో సేకరించిన వివరాలు, రైతుల అభిప్రాయాలను పూర్తి స్థాయి నివేదిక ను రాష్ట్ర పోల్యూషన్ కంట్రోల్ బోర్డు కి అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు జిడుగు శ్రీనివాసరావు, రమేష్, జిడుగు లక్ష్మీనారాయణ, వెంకటనారాయణ, అంజిబాబు, యలగాల మేరయ్య, రాంబాబు, భూషయ్య, గోవిందయ్య, రామారావు, భాస్కరావు తదితరులు పాల్గొన్నారు.



# అందరికీ ఆదర్శంగా వార్త




**కొత్తగూడెం, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త):** పత్రిక అంటే కేవలం వార్తలు సేకరించి వాటిని పాఠకులకు చేరవేయడమే కాదని సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా ముందుండి అందరిని కలుపుకొని పోవడం అంటూ వార్త దినపత్రిక నిరూపిస్తోందని జిల్లా జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజేందర్ అన్నారు. స్థానిక శ్రీనిధి ఫంక్షన్ హాల్లో శుక్రవారం కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, వార్త దినపత్రిక రీజినల్ మేనేజర్ జాగు వెంకటరత్నంతో కలిసి వార్త విపి క్రికెట్ టోర్నమెంట్ నాల్గవ సీజన్ జెర్సీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. ప్రస్తుత దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరికి వ్యాయామం అవసరమని, టెక్నాలజీ పేరుతో అందరూ కుర్చీలకే పరిమితమై విధులు నిర్వహిస్తున్నారని అప్పుడప్పుడు ఇలాంటి ఆటవిడుపు కార్యక్రమాలు నిర్వహించడం ఆరోగ్యానికి మంచిదని అన్నారు. వార్త పత్రిక ఆధ్వర్యంలో అన్ని డిపార్ట్మెంట్లను కలుపుకొని క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని, వచ్చే ఏడాది మరిన్ని క్రీడా పోటీలను ప్రవేశపెట్టి పత్రిక ఆధ్వర్యంలో నిర్వహిస్తే బాగుంటుంది అని చెప్పారు. ఈ సందర్భంగా కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ మాట్లాడుతూ... వార్తాపత్రికలు వస్తున్న కథనాలు బాగున్నాయని పత్రిక ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. క్రీడల పట్ల మక్కువ చూపుతూ ఆసక్తి ఉన్న శాఖలను పోటీలో పాల్గొనేలా చేయడం ప్రశంసనీయమన్నారు. కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కల్పనా చౌదరి మాట్లాడుతూ... పత్రిక అంటే కేవలం కథనాలకే పరిమితం కాకుండా తమ వంతు బాధ్యతగా క్రీడా పోటీలు నిర్వహిస్తూ క్రీడల పట్ల అవగాహన పెంపొందించడంలో వార్తాపత్రిక ఒక మంచి కార్యక్రమం నిర్వహించడం అభినందించారు. ఎప్పుడు ఏదో ఒక పనిలో బిజీగా ఉండే ప్రభుత్వ శాఖల అధికారులు విలేకరులు అందరు కలిసి ఆటవిడుపుగా క్రీడల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. పత్రిక రథసారధి, వార్తాపత్రిక రీజినల్ మేనేజర్ జాగు వెంకటరత్నం మాట్లాడుతూ... తమ పత్రిక ఆధ్వర్యంలో విపి క్రికెట్ పోటీలో నిర్వహించడం ఇది నాలుగవసారి అని అన్నారు. ఎలాంటి ప్రవేశ రుసుము లేకుండా క్రికెట్ పోటీలు నిర్వహించడంతో పాటు పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల కోసం మధ్యాహ్న భోజనాన్ని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. వార్త పత్రిక యాజమాన్యం, విలేకరులు అందరు సమిష్టి కృషి ఫలితమే ఈ క్రీడా పోటీల విజయవంతం అని అన్నారు. మూడు దఫాలుగా నిర్వహించిన క్రికెట్ పోటీలు విజయ వంతంగా పూర్తి చేసుకున్నమని, ఈనెల 28వ తేదీ నుండి జరిగే ఈ క్రికెట్ పోటీలను కూడా అందరం కలిసికట్టుగా పనిచేసి విజయవంతంగా పూర్తి చేస్తామన్నారు. వార్తాపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సింగరేణి డిప్యూటీ జనరల్ మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, సీఐ నరేష్, ఏపీ జెన్కో ఈఈ శ్రీనివాస్, ట్రాన్స్కో ఏడిఈ మధు, కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కల్పనా చౌదరి, ఎంఈఓ కృష్ణయ్య, యూనియన్ అధ్యక్షులు శ్రీనివాసరావు, బ్యూరోలు శ్రీనివాసరావు, పీవీ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.







## ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, ఫిబ్రవరి 06, (ప్రభాతవార్త :** ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ నెలవారీ తనిఖీ చేశారు. ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సైరన్ మోగుతున్నది పరిశీలించారు. భద్రతా సిబ్బంది షిఫ్టు ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం, ఎఫ్ఎల్సి చేపట్టుటకు కావాల్సిన కావాల్సిన భవన నిర్మాణం గురించి అధికారులకు సూచనలు చేశారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, ఆర్ అండ్ బి డిఇ లఖన్ నాయక్, ఎన్నికల డిటి అన్సారీ, ఆర్ అండ్ బి ఏఇ లలిత, అధికారులు తదితరులు ఉన్నారు.

## సింగరేణి స్కూల్స్ ఉన్నత ప్రమాణాల విద్యకు నిలయాలు

### మణుగూరు ఏరియా జిఎం దుర్గం రామచందర్

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 06:**




మణుగూరు ఏరియా పీవీ కాలనీ సింగరేణి పాఠశాలలో శుక్రవారం 48వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ హాజరై మాట్లాడుతూ సింగరేణి పాఠశాలలు ఉన్నత ప్రామాణిక విద్యకు నిలయాలు సింగరేణి యాజమాన్యం ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యార్థులకు సకల సౌకర్యాలతో ఉన్నతమైన విద్యతో పాటు వైజ్ఞానిక సృజనాత్మకతను కూడా బోధిస్తూ ఉందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, అంకితభావంతో చదువుతూ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించి ఉపాధ్యాయ విద్యకు చదువుకున్న పాఠశాలకు పేరు ప్రతిష్టలు పెంచాలని సూచించారు. అనంతరం సింగరేణి జిఎం( సివిల్) అండ్ ఎడ్యుకేషన్ పాట్రాన్ మెంబర్ డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి క్రమ శిక్షణ, అంకితభావం, ఏకాగ్రత, సంకల్పం అవసరమని పేర్కొన్నారు. తొలుత సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్. కల్యాణి వార్షిక రిపోర్ట్ నివేదించినారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో క్రీడ్నాలలో పాల్గొన్న విద్యార్థులకు అతిథులు బహుమతులను అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించారు. ఈ కార్యక్రమంలోసింగరేణి పాఠశాల కరెస్పాండెంట్ అండ్ డిజిఎం(పర్సనల్) ఎస్. రమేష్, సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి, ఎస్ఓ టు జిఎం బి. శ్రీనివాస చారి, డిజిఎం( సివిల్) శివ ప్రసాద్, ఎంటీ (ట్రైనీ) శ్రీకర్, మెకానికల్ ఫోర్ మెన్ అన్విత, హెచ్ఎం ఆర్. కల్యాణి, ఎం. వేణు, ఎం.పి.మస్తానయ్య, ఉపాధ్యాయులు, పిఈటి షాహిద్ తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరాలు పాల్గొన్నారు.



## లైఫ్ సర్టిఫికెట్ అప్డేట్ చేసుకోవాలి

### జీఎం ఎం. షాలేం రాజు

**రుద్రంపూర్, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త):** కొత్తగూడెం ఏరియాలో కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికల్ స్కీం (సిపిఆర్ఎంఎస్) ద్వారా వైద్య సేవలు పొందుతున్న మాజీ ఉద్యోగులు, వారి జీవిత భాగస్వాములు జీవన్ ప్రమాణ్ పోర్టల్లో తమ లైఫ్ సర్టిఫికెట్ను తప్పనిసరిగా పునరుద్ధరణ (అప్డేట్) చేసుకోవాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగూడెం ఏరియాలో సుమారు 3 వేల మంది మాజీ ఉద్యోగులు , వారి జీవిత భాగస్వాములు సిపిఆర్ఎంఎస్ స్కీం ద్వారా కంపెనీ అందిస్తున్న వైద్య సేవలను పొందుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ స్కీం కింద మెడికల్ కార్డు కలిగిన లబ్ధిదారులు ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో జీవన్ ప్రమాణ్ పోర్టల్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్ అప్డేట్ చేయించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. నేటి వరకు 389 మంది మాజీ ఉద్యోగులు, 513 మంది వారి జీవిత భాగస్వాములు ఇప్పటికీ లైఫ్ సర్టిఫికెట్లను అప్డేట్ చేయించుకోలేదని వెల్లడించారు. లైఫ్ సర్టిఫికెట్ పునరుద్ధరణ చేయని పక్షంలో అత్యవసర వైద్య పరిస్థితుల్లో మెడికల్ కార్డు ద్వారా చికిత్స పొందడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని జీఎం హెచ్చరించారు.

## అధికారులు పూర్తి అవగాహనతో విధులు నిర్వర్తించాలి



### చిన్నపాటి తప్పిదం కూడా పెద్ద సమస్యలకు దారితీయవచ్చు

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన

**కొత్తగూడెం, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త):** జిల్లాలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలను ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా పూర్తిస్థాయిలో పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తెలిపారు. శుక్రవారం పాల్వంచలోని అనుబోస్ కళాశాలలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు నియమితులైన పిఒ లు, ఏపీవోలు కు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల ప్రక్రియలో చిన్నపాటి తప్పిదం కూడా పెద్ద సమస్యలకు దారితీయవచ్చని అన్నారు. అందువల్ల ప్రతి పోలింగ్ అధికారి పూర్తి అవగాహనతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ ప్రారంభం నుంచి ముగింపు వరకు, అలాగే ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశను రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. ఓటింగ్ సామగ్రి నిర్వహణ, పోలింగ్ కేంద్రాల్లో శాంతిభద్రతలు, ఓటర్లకు కల్పించాల్సిన సౌకర్యాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఎన్నికల విధుల్లో పారదర్శకత, నిష్పక్షపాతత్వం అత్యంత కీలకమని , ఎన్నికల కోడ్ను కఠినంగా పాటించాలని, ఎటువంటి అక్రమాలు లేదా అవకతవకలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. శిక్షణ కార్యక్రమంలో వివరించిన అంశాలను పూర్తిగా అవగాహన చేసుకుని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆమె తెలిపారు. శిక్షణ సందర్భంగా పోలింగ్ అధికారులు (పి.ఒలు), అసిస్టెంట్ పోలింగ్ అధికారులు (ఎ.పి.ఒలు) వ్యక్తం చేసిన సందేహాలను జిల్లా ఎన్నికల మాస్టర్ ట్రైనర్ పూనపాటి సాయి కృష్ణ సవివరంగా నివృత్తి చేసి, ఎన్నికల నిర్వహణపై స్పష్టత కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి శ్రీరామ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.